



## కుప్పంలోని డిజిటల్ నెర్వ్ సెంటర్

# ప్రపంచానికే నమూనా

- కుప్పం ఏరియా ఆస్పత్రిలో రాష్ట్రంలో తొలి కేంద్రాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రోగుల వ్యక్తిగత వివరాలను డిజిటల్ గా నిర్వహించేలా డిజి నెర్వ్ కేంద్రం

**శాంతిపురం, మేజర్ న్యూస్:** రోగుల వైద్య రికార్డులను అస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలతో అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ కుప్పంలో ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఆవిష్కరించారు. పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన మిగతా 8లో





రేషన్ మాఫియాపై వరుస కథనాలతో

## స్పందించిన అధికారులు

4లో


సూర్య ఎఫెక్ట్

రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపిన సీఐ బాబి

అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యం లారీ పట్టివేత










# ఒక సంవత్సరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

## అభివృద్ధి సంక్షేమం చంద్రన్నకే సాధ్యం

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సాధ్యమని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ రాజు (పతిరాజు), యువనేత ప్రదీప్ రాజులు అన్నారు. గురువారం మండలంలోని శెట్టిపేట పంచాయతీ గ్రామాల్లో కూటమి ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమం గురించి వివరించారు. ప్రభుత్వం చేసిన పనులు చేపట్టబోయే కార్యక్రమాలను గురించి ప్రజలకు తెలిపారు. అదే విధంగా ఎర్రగానిపల్లి సమీపంలో గల యానాదుల ఇళ్లను పరిశీలించి నిర్మాణాలను త్వరితన చేపట్టాలని అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల వ్యక్తి అని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్తారని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు పగడాల హరి రాయల్ , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్తీక్ రాయల్ ,కాటిపేరు కుమార్ రెడ్డి, విద్యాసాగర్ నాయుడు, గణేష్ ,వినోద్ కుమార్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి నారాయణరాజు, నాగరాజు రెడ్డి, కుమార్ రాజు, అప్పినపల్లలి రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కాలనీలో ఉచిత మెడికల్ క్యాంప్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో విష జర్వంతో జాస్మిన్ మృతికి స్పందిస్తూ చంద్రగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి కుసుమ డాక్టర్ ఆర్ శిరీష ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. కాలనీ లోఇంటింటి ఫీవర్ సర్వే చేశారు. కాలనీలో ఎలాంటి ఫీవర్ కేసులులేవనినిర్ధారించారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఏంటి లార్వా ఆపరేషన్ చేయడం జరిగింది.డాక్టర్లు ప్రజలకు సూచనలోభాగంగా కాచి చల్లార్చిన నీటిని త్రాగ వలయునని, ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే పాటించ వలయునని, దోమతెరాలు వాడవలయునని, పరిసరాల పరిశుభ్రత పాటించ వలయునని, వేడి ఆహారం తీసుకోవాలని, ప్రజలకు ఆరోగ్య విద్య బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారిడాక్టర్ వి. బాలకృష్ణ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సెల్వియా, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూపకుమార్, ఎస్ఈఓ శివయ్య, ఎంపిహెచ్ఈఓ ఈశ్వరయ్య, రామాంజనేయరెడ్డి, ఎస్.వెంకటమ్మ, వాసుదేవ, శ్యామల, గంగయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లుపాల్గొన్నారు.



# సంస్కృతి దినదినాభివృద్ధి గర్వకారణం

**తిరుపతి ప్రతినిధి మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీ జ్ఞాన సంపదకు నిలయమని, సంస్కృత భాషాభివృద్ధిలో దినదినాభి వృద్ధి చెందడం గర్వకారణమని వీసీ జీఎస్ఆర్ కృష్ణ మూర్తి సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల అహోబిలం మఠం అందించిన అత్యంత ప్రతిష్టాత్మకమైన బిరుదులను స్వంతం చేసుకున్న పలువురు ఆచార్యులను ఆయన గురువారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృత వర్సిటీ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం వర్సిటీలోని అధ్యాప, అధికారుల బృందం సమిష్టికృషి అన్నారు. పలు శాస్త్రాలలో విద్వాంసులు, నిపుణులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. బిరుదాంకితులైన విశిష్టాద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ఆచార్యులు కేఈ దేవనాదన్, ఆగమ విభాగ ఆచార్యులు దర్శన స్కూల్ డీన్ విష్ణు భట్టాచార్యులు, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ రంగనాథన్, మీమాంస విభాగ అధ్యక్షులు డాక్టర్ టీఎస్ఆర్ నారాయణను వర్సిటీ తరఫున సన్మానించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం ఇటీవల నేపాల్లో జరిగిన 19వ ప్రపంచ సంస్కృత సదస్సులో నిర్ణయించిన పలు అంశాలను వీసీ అధ్యాపకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ వెంకట నారాయణ రావు, డీన్ రజినీకాంత్ శుక్ల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న మాజీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**తిరుమల మేజర్ న్యూస్:** కే లక్ష్మణ్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నా రు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందిన్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా శ్రీవారు ప్రసిద్ధి చెందారని తెలిపారు. 3.90లక్షల వ్యయంతో 2022 సంవత్సరంలో ఆయుర్వేద మెడిసిన్స్ తయారు చేయడానికి కొనుగోలు చేసిన మిషనరీ ఏదైతే ఉందో అది నాసిరకంగానే కాకుండా ఉపయోగంలోకి రాకుండా చేశారు. అలాగే అన్నప్రసాదాలను కూడా నాసిరకంగా భక్తులకు వితరణ చేసిన దాఖలాలు ఉన్నాయని, లడ్డు ప్రసాదానికి ఉపయోగించి నెయ్యిని కూడా కల్తీ చేసి భక్తులను కలవర పెట్టాయన్నారు. జరిగిన అవినీతికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి లేఖ రాసి పూర్తిగా దర్యాప్తు చేయాల్సిందిగా కోరుకుంటున్నానని తెలిపారు.



# అభివృద్ధికి టీడీపీ బ్రాండ్... టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్

**ప్రజలకు దగ్గరగా ఉన్న వారే నాకు దగ్గరగా ఉంటారు**
**కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఇకపై ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడు స్పష్టం చేటశారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటి ప్రచారం కార్యక్రమ నిర్వహణపై చంద్రబాబు కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు. చంద్రబాబు మాట్లాడుతూ పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీరు అంతా పాలుపంచుకోవాలి, నేను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పని చేస్తున్నాను. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. నేను మొదటి సారి కుప్పానికి వచ్చినప్పటి కంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. దాన్ని ప్రజలకూ తెలియ చెప్పాల్సిన బాధ్యతా ఉంది. గత పాలకులు అరాచకాలు చేసి 11కు పడిపోయారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారెంటీ అని చెప్పాం. హామీలిచ్చిన విధంగా పని చేస్తున్నామని ప్రజలకు చెప్పాలి. కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారం చేసేటప్పుడు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దండి. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారతారు కానీ కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు. డబుల్ సంక్షేమం చేస్తున్నాం.. ఫలితం కూడా డబుల్ గానే ఉండాలనే లక్ష్యంతో కేడర్ పని చేయాలి. కుప్పంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే, అవి కూడా ఏసీ బస్సులే ఉండేలా చేస్తాం. కుప్పంలో 100 శాతం సోలార్ రూఫ్ టాప్ చేయించాలి. కుప్పానికి ఎయిర్ పోర్టు రాబోతోంది. అభివృద్ధిని అడ్డుకోవద్దు. కుప్పం అభివృద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి. మల్లప్ప కొండ, నన్యాల్ వంటి వాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలి." అని చంద్రబాబు చెప్పారు.



**టీడీపీ కార్యకర్తకి మంచి పేరు శాశ్వతం కావాలి...** ప్రజలకు దగ్గరైన వారు నాకు దగ్గరగా ఉంటారు. ప్రజల్లో చెడ్డ పేరుంటే నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తాను. కుప్పంలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే ఫార్ములా. టీడీపీ కుటుంబ సభ్యులకు సమాజంలో శాశ్వతంగా మంచి పేరు ఉండాలి. పార్టీ కోసం పని చేసిన వారికి.. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రయార్టీ ఇవ్వాలి. టీడీపీది పెద్ద సైన్యం. ఎవరి పరిధిలో వారు చేస్తే అద్భుతాలు సాధించగలం. రాబోయే నెల రోజుల్లో 100 శాతం ఇంటింటికి ప్రచారం చేయాలి. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ 5-6 శాతం పెరగాలి. లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడతాం." అని టీడీపీ అధినేత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు విజయ రామరెడ్డి చంద్రశేఖర్ ఉదయ్ కుమార్ ఆర్ఎస్ మనీ నాగరాజు మహిళా అధ్యక్షురాలు అనసూయ మాజీ ఎంపీటీసీ శ్రీరాములు విజయకుమార్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఐసీఎస్ఐ స్నాతకోత్సవం

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) స్నాతకోత్సం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆ సంస్థలో కంపెనీ సెక్రటరీ కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమ ముఖ్యఅతిథిగా హాజరై పట్టాలను అందజేశారు. విసి ఉమ మాట్లాడుతూ కంపెనీ కార్యదర్శులుగా బహుముఖ పాత్రలు పోషించి దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. దేశ వృద్ధి, అభివృద్ధి ఆర్థిక స్థితిని మదింపు చేసే కీలక బాధ్యతలు చేపట్టే ప్రధానమైన కోర్సును పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఎస్ఐ ఉపాధ్యక్షులు పవన్ చందక్, కౌన్సిల్ సభ్యుడు సీఎస్ మోహన్ కుమార్, సీఎస్ వెంకటరమణ, ఐసీఎస్ఐ ఎస్ఐఆర్సి ఛైర్మన్ సీఎస్ మధుసూధనన్, ప్రీతి కౌశిక్ బెనర్జీ పాల్గొన్నారు.



# మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**పలమనేరు మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి మునిరత్నం, డిమాండ్ చేశారు.అందులో భాగంగా గురువారం పలమనేరు పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయము నందు డివిజన్ కార్యదర్శి మణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. డి.వి మునిరత్నం మాట్లాడుతూ... లక్షలాది రూపాయలు అప్పులు చేసి మామిడి తోటలు పెంచిన రైతులకు ఆఖరకు మొండి చెయ్యి మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది రైతులు తెచ్చిన అప్పులు కట్టలేక వడ్డీల పై వడ్డీ పెరిగి అసలు వడ్డీ కట్టలేక కొంతమంది రైతులు భూములను అప్పు ఇచ్చిన వారికే చెల్లించే పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా యువజన నాయకులు సోమరాజు, మహిళా నాయకులు రత్నమ్మ, సరస్వతి, నారాయణ శెట్టి మాట్లాడుతూ మామిడి రైతులకు ప్రభుత్వము గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పి రోజులు గడుస్తున్న మాట నిలబెట్టుకోలేక పోయారని విమర్శించారు. రైతే దేశానికి రాజు అంటూ నాయ కులు చెబుతున్న మాటల్లో నిజము లేదనడానికి రైతుల పడు తున్న కష్టాలే నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ఫ్యాక్టరీలు, వ్యాపా రస్తులుతో చర్చలు జరిపితే సమస్య పరిష్కారం అవుతుందని పాలకులు నిర్లక్ష్యం చేయడం వలనే ప్రస్తుతం దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతన్నలు బిక్షగాలుగా అడుక్కునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది రైతులు మామిడి కాయలకు రేట్లు రాకపోవడంతో విరక్తి చెంది మామిడి చెట్లను జెసిబిలు ద్వారా తొలగించేస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వాలే రైతులను పండ్లు చెట్లు నాటిన లబ్ధిదారులకు ప్రోత్సాహం కల్పిస్తామని సూచనలు ఇవ్వడంతో రైతుల ఆశపడి జీవితాలు బాగుపడతాయని చెట్లు నాటితే కోతకు వచ్చే సమయానికి ధరలు లేక ప్రభుత్వం సహాయం అందక రైతన్న దిక్కు లేని వాడిగా దిక్కులు చూస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మామిడి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, సర్దార్, అమానుల్లా, ఆనంద శ్రీరాములు, శివ, మునస్వామిలు పాల్గొన్నారు.



## సామన్యులపై కాదు నాయుకులపై కేసులు పెట్టండి

**వాకాడు, మేజర్‌న్యూస్:** సామాన్యులపై కాకుండా, నాయకులపై అక్రమ కేసులు పెట్టండి ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నామని మండల వైఎస్ఆర్సిపి నేతలు టిడిపి నేతలపై మండిపడ్డారు. గురువారం వాకాడులో నేదురుమల్లి హిమ కుమార్ రెడ్డి నివాసంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని కూటమి నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నానని మీరు రాజకీయ వేధింపులు,కక్షలు చేయాలంటే నాయకులపై చేయండి, సామాన్యులపై కాదని టిడిపి నేతలకు దామోదర్ రెడ్డి హెచ్చరించారు, గత రెండు రోజుల క్రితం జడ్పిటిసి రామకృష్ణ, మరో నలుగురుపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు న్యాయమని ఎద్దేవ చేశారు, టిడిపి సంవత్సరం పరిపాలనలో టిడిపి నాయకులు అక్రమంగా దౌర్జన్యంగా గ్రావెల్, ఇసుక దందాలు చేయడం లేదా అని విమర్శించారు. ఎన్నడు లేని విధంగా సామాన్యుపై కేసులు పెట్టడం ఇప్పటివరకు లేదని టిడిపి నాయకులకు దామోదర్ రెడ్డి గుర్తు చేశారు, ఇది ఏ పార్టీకి మంచి పద్ధతి కాదని దామోదర్ రెడ్డి విమర్శలు చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు నేదురుమల్లి హిమ కుమార్ రెడ్డి, సుధాకర్ నాయుడు, రవి శేఖర్ రెడ్డి, గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ఉన్నారు.



## రైతులకు సబ్సిడీపై జిప్సం బస్తాలు పంపిణీ

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** కృష్ణపట్నం పోర్ట్ మరియు అదానీ ఫౌండేషన్ సహకారంతో, కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏరూరు గ్రామం కె.ఎఫ్.సి.ఎల్‌లో నమోదు చేసుకున్న అర్హత కలిగిన రైతులకు ప్రతి ఒక్కరికి 10 జిప్సమ్ బ్యాగులు సబ్సిడీ ధరకు గురువారం అందజేయబడ్డాయి. ఇంకా ఈ కార్యక్రమంలో ట్రెజరర్ షఫీ, మీడియా, ట్రైనింగ్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ సాయినాథ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నవీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని మద్దాలి గ్రామంలో పార్టీ కార్యకర్త చాపల ప్రభాకర్ మాతృమూర్తి అంకమ్మ ఉత్తరక్రియలలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గూడూరు శాసన సభ్యులు డా.పాశం సునీల్ కుమార్, కోట మండలం టీడీపీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, కోకర్ల మధు యాదవ్, జితేందర్ రెడ్డి, దారా సురేష్, మర్రి పోలయ్య, శంషుద్దీన్ పాల్గొన్నారు.



## నియోకవర్గ సమగ్రాభివృద్ధి ప్రణాళికపై ఎమ్మెల్యే సమీక్ష

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి ప్రణాళికపై అధికారులు ప్రజా ప్రతినిధులతో ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం ఉదయం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీన పాల్గొన్నారు. ఎంఎల్ఏ పాశం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలతోపాటు పట్టణ పరిధిలో అభివృద్ధి ప్రణాళికపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని అన్నిశాఖల అధికారులను కోరారు. అధికారులు ఆయా మండల, గ్రామ స్థాయి నాయకులతో సమన్వయం చేసుకుని చేట్టాల్సిన అభివృద్ధి పనులపై నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పి, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంఎపిడిఓలు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పాడుపు, వెలుగు తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వినుత కోటా ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 51వ వారం శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం వద్ద అన్న దానం నిర్వహించి 500 మందికి అన్నదానం చేశారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతి వారం అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జన సేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు దగ్గరుండి ఈ అన్నదాన కార్యక్రమం సమన్వయం చేసుకోవడం రాష్ట్రంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని వినుత అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావలి. శివకుమార్, తోట. గణేష్, బి యస్ యస్ దమ్ము రాయల్, రామ్, సురేష్, రాజ్యు లక్ష్మి, లత, లక్ష్మి, ఆర్ ఆర్ యమ్ అధ్యక్షులు సిద్దులగారి ప్రసాద్, నాగేంద్ర, దినేష్, ఆటో నాగరాజు. మురళి రాయల్, అశోక్, కార్తీ, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామంలో చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే పాశంసునీల్ కుమార్ గురువారం పాల్గొని ప్రారంభించారు. ఆయనకు స్థానిక నాయకులు తదితరులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ కాలనీల్లో దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో ఆయన పర్యటించారు. పది లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్ళి ప్రజలకు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పించన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ఆరా తీశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధి టి.డి.పి హయాంలోనే జరిగిందని తెలిపారు. అన్నదాన సుఖీభవ, వచ్చే నెల 15వ తేదీ నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ఏ.పి కొత్త చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, చెరుకూరు పద్మజ, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి గుండాల లీలావతి, ముచ్చకాయల నంద కుమార్, ఒబ్బాయి శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి, మండల మహిళా అధ్యక్షురాలు నెల్లటూరు సుప్రజ, మేఘనూరు వెంకటకృష్ణయ్య, కోట సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దువ్వూరు రామచంద్రా రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షురాలు చెరుకూరు ఆదెమ్మ, చాకిరి నరసింహులు, డి.వెంకటేశ్వర్లు, పూనమల్లి రవి కుమార్, దేశయ్య పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రాలతో డిజిటల్ నెర్వ్ సెంటర్ అనుసంధానం చరిత్ర సృష్టిస్తుంది

### వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగంలో ప్రజలకందించే సేవలను మెరుగుపర్చే విధంగా ఏర్పాటు చేసిన డిజిటల్ నెర్వ్ సెంటర్‌లను ఆయా నియోజకవర్గ పరిధిలోని ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించే ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా కుప్పం ఏరియా ఆస్పత్రిలోని డిజిటల్ నెర్వ్ సెంటర్ ను నియోజకవర్గంలోని 13ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం కుప్పంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌యాదవ్, స్పెషల్‌చీఫ్ సెక్రెటరీ ఎం.టి. కృష్ణబాబు, వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ వీరపాండియన్, టాటా కన్సల్టెన్సీ సంస్థ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ 13 ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది తమ సేవలను మెరుగు పర్చుకునేందుకు ముఖ్యమంత్రి అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చారన్నారు. ఇప్పటి వరకూ రొటీన్ పద్ధతిలో ప్రజలకు అందిస్తున్న వైద్య ఆరోగ్యసేవలను ఈ కార్యక్రమం ద్వారా వినూత్నంగా మరింత మెరుగైన రీతిలో అందించవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా వుండటం మనం అందరం గర్వించదగిన విషయమన్నారు. ఈ సమయంలో తాను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని మంత్రివర్గంలో మంత్రిగా వుండటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు.



## పూరి గుడిసె దగ్ధం

**వాకాడు, మేజర్‌న్యూస్:** దుగరాజపట్నం రోడ్డు మార్గంలో ఎస్సీ గురుకుల పాఠశాల సమీపాన రోడ్డు పక్కన ఉన్న పూరి గుడిసె గురువారం దగ్ధమైనది. గుడిసె పై విద్యుత్తు లైన్లు ఉన్నాయి, విద్యుత్ ప్రవాహంలో సంభవించే మార్పులు వలన వచ్చే మంటలు పూరి గుడిసె పై పడి మంటలు వ్యాపించి గుడిసె కాలి నదా, లేదా నివాసిత గుడిసెకు సమీపాన ఉన్న ఇటుక బట్టీల వల్ల అగ్ని ప్రమాదం సంభవించిందో తెలియటం లేదు. ఏ ది ఏమైనా పూరి గుడిసె పూర్తిగా కలిపోవడంతో బాధితులు మురారి మురళి,వెంకటయ్య, రవిలు సర్వసం కోల్పోయారు. గృహంలో ఉన్న 25వేల రూపాయలు నగదు, విలువైన వస్తువులు, వంట సామాగ్రి, విద్యార్థుల సర్టిఫికెట్లు పూర్తిగా కాలిపోయాయని బాధితులు తెలిపారు. ఊహించని ప్రమాదానికి తాము నిరాశ్రయులము అయ్యామని ప్రభుత్వం, దాతలు సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## గోవిందరాజుల దేవాలయ ప్రాంతంలో అగ్ని ప్రమాదం దురదృష్టం

### నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి గోవిందరాజుల దేవాలయ ప్రాంతంలోని సన్నిధి వీధిలో అగ్నిప్రమాదం జరగడం దురదృష్టకరం. ప్రమాదం చోటు చేసుకున్న సన్నిధి ప్రాంతాన్ని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డా శిరీష సందర్శించారు. నగర పాలక సంస్థ విపత్తు నివారణ, అగ్ని మాపక శాఖ అధికారి శ్రీనివాస రావుతో కలిసి అగ్ని ప్రమాదానికి గురైన షాపును, సన్నిధి వీధిలో ఉన్న ఇతర షాపులను సందర్శించి ఘటన కారణాలను అడిగి తెలుసుకున్నారు. షాపు నిర్వాహకులు అగ్నిప్రమాద శాఖ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని కోరారు. నిర్లక్ష్యం వద్దు ఆలయ ప్రాంతంలో భక్తుల సందర్శన ఉంటుంది కనుక ఈ ప్రాంతంలో ఉన్న షాపులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



**సమగ్ర నివేదిక ఇవ్వాలని విపత్తు నివారణ అగ్ని మాపక శాఖకు ఆదేశం...** రాత్రి జరిగిన అగ్ని ప్రమాదాన్ని సకాలంలో నివారించిన తిరుపతి విపత్తు నివారణ, అగ్ని మాపక అధికారులను, సిబ్బందిని మేయర్ అభినందించారు. అదే సమయంలో గోవిందరాజుల దేవాలయ ప్రాంతంలో జరిగిన ఘటన నేపథ్యంలో నగరంలోని కీలక ప్రాంతాలలో ఉన్న షాపులలో నిబంధనలు పాటించే విధంగా చూడాలని మొత్తం నగర పరిధిలో వాస్తవ పరిస్థితులపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తిరుపతి నగరం శ్రీవారి భక్తులు సందర్శించే ప్రాంతం కనుక ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. షాపు నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు తీసుకునేలా చైతన్యం కల్పించాలని అదే సమయంలో నిబంధనలు పాటించే విషయంలో రాజీ ధోరణి ఉండకూడదన్నారు. అగ్ని ప్రమాదానికి గురి అయిన షాపుతో సహ మొత్తం పరిస్థితి పై నివేదిక ఇవ్వాలని నగర పాలక సంస్థ విపత్తు నివారణ శాఖను ఆదేశించారు.

# డిమాండ్‌కు తగ్గ పంటలు వేయండి

**- మామిడి రైతులు- పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలి**
**- మామిడి కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని పరిశ్రమలకు ఆదేశం**
**- అదనపు ధర ఇచ్చిన ప్రభుత్వానికి మామిడి రైతుల ధన్యవాదాలు**
**- ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు పల్ప్ పరిశ్రమలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం**




**కుప్పం, మేజర్ న్యూస్ :** మామిడి రైతులు పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గురువారం కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం,కడపల్లిలోని తన నివాసంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు, ప్రాసెసింగ్ యూనిట్లతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. రైతుల నుంచి తక్షణం మామిడి కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని ప్రాసెసింగ్ , పల్ప్ పరిశ్రమలను సీఎం ఆదేశించారు. అదే సమయంలో పల్ప్ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. మామిడి రైతులకు భవిష్యత్తులోనూ ఎలాంటి సమస్యా లేకుండా ప్రభుత్వం వైపు నుంచి కార్యాచరణ చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. మరోవైపు ఆర్డర్లు లేవని, నిల్వ చేసుకోడానికి స్థలం లేదని పల్ప్ పరిశ్రమలు మామిడిని కొనుగోలు చేయటం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని చోట్ల అన్ లోడింగ్ కోసమే 3-4 రోజుల సమయం పడుతోందని ముఖ్యమంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన సీఎం తక్షణం ఉత్పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రల ప్రతినిధులకు సూచించారు. మరోవైపు పాకిస్తాన్ , ఆఫ్రికన్ దేశాల్లో దిగుమతి సుంకాలు లేవని, యూరోపియన్ దేశాల్లో దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉన్నాయని మ్యాంగో పల్ప్ పరిశ్రమలు, ఎగుమతిదారులు సీఎం కు తెలియచేశారు. సుంకాలు తగ్గించేలా ఆయా దేశాలను ఒప్పించేందుకు కేంద్రంతో మాట్లాడాలని కోరారు. అలాగే మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా మాట్లాడాలని సీఎంకు విన్నవించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జీఎస్టీ తగ్గింపు పై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని.. మరోమారు దీనిపై మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎకరాకు 6-12 టన్నుల మేర మామిడి ఉత్పత్తి వచ్చిందని రైతులకు మంచి ధర రావాలని అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమకు వయబిలిటీ రావాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మూడు రోజుల పాటు మ్యాంగో జ్యూస్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అయితే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషకాహారంగా గుడ్డును అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ అంశంపై అధ్యయనం చేసి తదుపరి ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు.

### అంతర్జాతీయ ప్రమాణాలతో మామిడి పండించండి

మామిడి పంటలో ఎరువులు పురుగుమందులు వాడకుండా అత్యుత్తమ విధానాలను అనుసరించాలని సీఎం చంద్రబాబు రైతులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అంతా నేచురల్ ఫార్మింగ్ దిశగా అడుగులేస్తోందని.. మ్యాంగో రైతులు క్రమశిక్షణతో ఎరువులు , పురుగుమందుల వాడకం తగ్గించాలన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెస్టింగ్ , ట్రేసింగ్, సర్టిఫికేషన్ వచ్చిందని .. మన ఉత్పత్తులు అమ్ముడు పోవాలంటే ప్రపంచ ప్రమాణాలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ పరిశ్రమలు వారి సామర్థ్యానికి తగినట్టుగా రైతుల నుంచి మామిడి కొనుగోలు చేయాలని.. అప్పుడే రైతుకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎలాంటి వెయిటింగ్ లేకుండా మామిడి రైతులకు రూ.8 ధర చెల్లించి కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వారి మాయలో పడొద్దని సీఎం రైతులకు హితవు పలికారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఈ సమావేశంలో 33 మంది మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు, రైతులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లాలో 30 మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు పని చేస్తున్నాయని, వారి కంబైన్డ్ కెపాసిటీ 7,000 మెట్రిక్ టన్నులు కాగా 6,500 మెట్రిక్ టన్నులు సేకరించడం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకూ 1.12 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు చేయడం జరిగిందని, ఇంకా 1.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఉత్పత్తి రావాల్సి ఉందని సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,చిత్తూరు ఎంపి డా. దగ్గుమళ్ళ ప్రసాద్, రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి, జెసి జి. విద్యాధరి,కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, చిత్తూరు,పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, హార్టికల్చర్ డీడీ మధుసూదన్ రెడ్డి, మామిడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య ఎఫెక్ట్

# రేషన్ మాఫియాపై వరుస కథనాలతో స్పందించిన అధికారులు

**- రేషన్ మాఫియా పై ఉక్కుపాదం మోపిన సీఐ బాబి**
**-అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యం లారీ పట్టివేత**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** “నేటి దినపత్రిక సూర్య “వరుస కథనాలకు అధికారులు స్పందిస్తూ రేషన్ మాఫియా పై నాయుడుపేట అర్బన్ సీఐ బాబి ఉక్కు పాదం మోపుతున్నారు.



పేదలకు అందవలసిన రేషన్ బియ్యం పక్కదారిన పడుతుంది. కొందరు అక్రమదారులు రేషన్ బియ్యాన్ని సేకరించి ఇతర రాష్ట్రాలకు , ఇతర జిల్లాలకు అధిక ధరకు విక్రయిస్తూ కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు అంటూ నేటి దినపత్రిక సూర్య తెలుగు జాతీయ దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే . ఈ రేషన్ మాఫియా. నాయుడుపేట అర్బన్ సీఐ బాబి మెరుపు దాడులుచేసే ఉక్కుపాదంమోపుతున్నారు.తాజాగా నాయుడుపేట పుదురు హైవే పెట్రోల్ బంకు సమీపంలో గురువారం అక్రమంగా భారీగా రేషన్ బియ్యం లారీని నాయుడుపేట అర్బన్ సీఐ బాబి తన సిబ్బందితో కలిసి మెరుపు దాడులు చేసి పట్టుకున్నారు. శ్రీకాళహస్తి నుంచి నెల్లూరుకు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో సీఐ బాబి తమ సిబ్బందితో కలిసి మల్లాం కూడలి జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీపై మెరుపు దాడులు చేసి లారీని పట్టుకున్నారు. ఈ తనిఖీల్లో లారీలో భారీగా అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. 20 టన్నులు రేషన్ బియ్యం దాదాపు 400 బస్తాలు పట్టుకున్నట్లు సమాచారం . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా రేషన్ బియ్యాన్ని రవాణా చేసినా, కొనుగోలు చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తూ వారి వివరాలు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామ సీఐ బాబి తెలిపారు. రేషన్ బియ్యం అధిక సంఖ్యలో తిరుపతి జిల్లా నుంచి నెల్లూరుకు అక్రమంగా తరలింపులు జరుగుతున్నాయి. వీటిపై పోలీసులతో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు ప్రత్యేక నిఘా పెట్టి నివారించాల్సిన అవస్యకత ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు.


సూర్య
13 Jun 2025 - Page 1
రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సీఐ ఉక్కు పాదం
సూర్య ఎఫెక్ట్
రేషన్ బియ్యం దందా..!?



# ఎన్ఐఎంహెచ్ వేదిక్ వర్సిటీ ఒప్పందం



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ (ఎన్ఐఎంహెచ్)తో ఆయుర్వేద విజ్ఞానంపై ఎస్వీ వేదిక్ వర్సిటీ ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ మేరకు వర్సిటీలో వీసీ రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ భాస్కరుడు, ఎన్ఐఎంహెచ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోలి పెంచల ప్రసాద్ ఒప్పందపు పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇరువురి ఒప్పందం ద్వారా వేద జ్ఞానాన్ని ఆయుర్వేద, వారసత్వ పరిశోధనలతో సమన్వయం చేయడం, ప్రధాన వృక్షాలు, లోహాలు, ఖనిజాలు, జంతు ఉత్పత్తులు, ఇతర పూజా సామగ్రి వంటి స్థానిక సంప్రదాయాలను డాక్యుమెంట్ చేయడం, వైదిక గ్రంథాల్లో ఉన్న మూలలను శోధించి శాస్త్రీయతను నిరూపణ చేయటం, అష్టాదశ సంస్కారాలపై ప్రభావవంతమైన విద్యా వనరులను రూపొందించడం, ఆయుర్వేదంతో పాటు ఇతర అనుబంధ విషయాలలోని తాళపత్రాల వివరణాత్మక జాబితా సిద్ధం చేయడం, నామకరణం, అన్నప్రాశన, ఉపనయన వంటి సంస్కారాలపై మల్టీమీడియా కంటెంట్ అభివృద్ధి చేయడం, నక్షత్ర వనం, నవగ్రహ వనం మొదలైన ఆయుర్వేద మూలికావనాల నిర్వహణ, దానివలన కలిగే ఆరోగ్యపరమైన ప్రభావాలపై సంయుక్త పరిశోధన వంటి కీలక అంశాలపై సహాయ సహకారాలు అందిపుచ్చుకోవాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధన డైరెక్టర్ డాక్టర్ రాధేశ్యామ్, డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# చిత్తూరు డంపింగ్ యార్డును పూర్తిస్థాయిలో శుభ్రం చేయిస్తాం

**- సుపరిపాలనలో తొలి అడుగు” ఒక గొప్ప కార్యక్రమం**
**- జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**
**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌తో కలిసి చిత్తూరు డంపింగ్ యార్డు పరిశీలన**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** చిత్తూరు వాసుల చిరకాల కోరిక సంతపేటలోని డంపింగ్ యార్డును పూర్తిస్థాయిలో శుభ్రం చేసి సుందరంగా మారుస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. గురువారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ తో కలిసి నగరంలో సంతపేటలోని చిత్తూరు నగరపాలక సంస్థ డంపింగ్ యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ పనులను పరిశీలించారు. బయోమైనింగ్ జరుగుతున్న తీరుపై జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్మెంట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో చర్చించారు. అక్టోబర్ కల్లా డంపింగ్ యార్డులోని వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. బయోమైనింగ్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం “సూపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే” కార్యక్రమం గొప్ప ఉద్దేశంతో చేపట్టడం జరిగిందన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేసిందని.. వీటన్నింటినీ వివరిస్తూ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని మరో నాలుగేళ్లు మరింత ఉత్సాహంగా ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో చేపడుతున్నట్లు చెప్పారు. డంపింగ్ యార్డులో గత 30 ఏళ్లుగా పేరుకుపోయిన సుమారు 1.20 లక్షల టన్నుల లేగసీ వేస్టును శుభ్రం చేసే పనులను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ సందర్భంగా ఏళ్లనాటి సమస్యను పరిష్కరిస్తున్న ప్రభుత్వానికి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరపాలక అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో సినిమా హీరో బాలాజి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ప్రముఖ సినిమా నటుడు బాలాజి గురువారం కుటుంబ సభ్యులతో శ్రీ జ్ఞానప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి రాహు-కేతు పూజలు జరిపించి స్వామి అమ్మవారి దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే బాలాజి కుటుంబ సభ్యులకు ఆశీర్వాదం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆర్ముగం, దేవస్థానం పిఆర్ఓ ముని వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# చిల్లిగవ్వ ఇవ్వని వ్యక్తులు పీ4పై విమర్శలా

- సామాజిక బాధ్యతగా గతంలో జన్మభూమి.. ఇప్పుడు పీ4
- బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు
- మామిడి రైతుల సమస్యలు తీరుస్తాం.. రైతులకు మాపై నమ్మకం ఉంది
- కుప్పంలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** చిల్లిగవ్వ ఇవ్వని వారు పీ-4 విధానాన్ని విమర్శిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. పేదరికం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ముందుకెళ్తుంటే.. దాన్ని అడ్డుకునేందుకు కొందరు రకరకాల విమర్శలు చేస్తున్నారని చంద్రబాబు అన్నారు. కుప్పంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై స్పందించారు. మీడియా సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదల్ని ఆదుకునేందుకు మార్గదర్శకుల్ని అన్వేషిస్తుంటే ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ వనరుల్ని దోచుకోవడం తప్ప చిల్లిగవ్వ ఖర్చు పెట్టని వాళ్లు రాజకీయాలు చేస్తున్నారు. సామాజిక బాధ్యత కింద సమాజానికి ఏదైనా చేస్తూనే ఉండాలి. గతంలో జన్మభూమి పిలుపునిచ్చాను, ఇప్పుడు పీ4 పేరిట కార్యక్రమం చేపట్టాం. గతంలో నేను చేసిన సాయంతో బాగా చదువుకుని అమెరికాకు వెళ్లి డబ్బులు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు మార్గదర్శకులుగా మారుతున్నారు. కుప్పం నియోజకవర్గంలోని తిమ్మరాజుపల్లి గ్రామ పేదలను పీ4 ద్వారా ఆదుకుంటామని ఓ కుటుంబం ముందుకు వచ్చింది. ఈ స్ఫూర్తినే నేను కోరుకుంటున్నాను. ప్రజలు సహకరిస్తుంటే.. కొందరికి నచ్చడం లేదు. కానీ ప్రభుత్వం తనపని తాను చేసుకునిపోతూనే ఉంటుంది. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే మా లక్ష్యం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు

"బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టంలేదు. కొందరు దీనిపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారు. తెలంగాణాలో చాలా ప్రాజెక్టులకు నేనే శంకుస్థాపనలు చేశా. గోదావరిలో నీళ్లు ఎగువన ఉన్న రాష్ట్రాలు, దిగువన ఉన్న రాష్ట్రాలూ వినియోగించుకోవచ్చు. రెండు వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి... ఆ నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలకూ ప్రయోజనం. గోదావరిపై తెలంగాణా కట్టిన ప్రాజెక్టులను నేను వ్యతిరేకించలేదు. రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాలు ఆరోగ్యమే. పేదలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా అత్యాధునిక సౌకర్యాలనూ పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కుప్పంలో టాటా భాగస్వామ్యంతో డీజీ నెర్వ్ సెంటర్ ప్రారంభించాం. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాం. నా నియోజకవర్గం కుప్పంలో ఇంటింటికీ ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించా. తెలుగుదేశం పార్టీకి ఓ యంత్రాంగం ఉంది. మాది కేడర్ బేస్డ్ పార్టీ. నెల రోజులపాటు జరిగే కార్యక్రమంలో లీడర్లు.. కేడర్ అంతా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తారు. అలాగే లోటుపాట్లు ఏమైనా ఉన్నా.. తెలుసుకుంటారు." అని సీఎం వెల్లడించారు.

### మామిడి రైతులను ఆదుకుంటాం

"కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తోంది. సమర్ధవంతంగా సమస్యల్ని పరిష్కరిస్తాం. తల్లికి వందనం పథకాన్ని ఏడుగురు పిల్లలు ఉన్నా ఇచ్చాం. ఒక్క కుటుంబానికి రూ.1.05 లక్షలు లబ్ది కలిగింది. పేదల సేవలో ద్వారా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. ఏడాదికి 34 వేల కోట్లు వ్యయం చేస్తున్నాం. ముందుగా చెప్పినట్టే ఏప్రిల్ నెల నుంచే పెంచిన పెన్షన్లు ఇచ్చాం. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఇవ్వలేమని నానా యాగీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డులు తారుమారు చేసేశారు. ప్రజలు చేస్తున్న 10 ఫిర్యాదుల్లో 8 భూ వివాదాలవే ఉంటున్నాయి. బ్లాక్ చెయిన్ ద్వారా ఈ సమస్యను సరిచేస్తున్నాం. గతంలో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ల్యాండ్ రికార్డులు నిర్వహించిన రాష్ట్రం. మంచి రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటోంది. గతంలో ఎప్పుడైనా మామిడికి అదనంగా రూ.4 ఇచ్చి కొనుగోలు చేశారా..? ఈసారి దిగుబడి బాగా వచ్చింది, అంతర్జాతీయ మార్కెట్లో సమస్య ఏర్పడింది. పండించిన పంటకు విలువ జోడింపు, ఫుడ్ ప్రాసెసింగ్ చేయాల్సి ఉంది. మామిడి రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. పల్ప్ కంపెనీలు సిండికేట్ అయ్యాయనీ అంటున్నారు. దీన్ని సెట్ చేస్తాం. శవరాజకీయాలు చేసిన వారు ఇప్పుడు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారు. మామిడి రైతుల సమస్యలను మేం పరిష్కరిస్తాం.. మాపై రైతులకు నమ్మకం ఉంది. గతంలో డ్రిప్ ఇరిగేషనుకు నిధులు ఇచ్చారా..? ఏనాడైనా హార్టీకల్చర్ సాగును పట్టించుకున్నారా..? ఇప్పుడేదేదో మాట్లాడితే రైతులు నమ్మరు. అన్నదాత సుఖీభవకు మేం రూ.20 వేలు ప్రకటించాం. గత ప్రభుత్వం రూ.7 వేలే ఇచ్చింది." ఇని చంద్రబాబు చెప్పారు.

### ఫేక్ ప్రచారం.. ఫేక్ రాజకీయం..

"ఫేక్ ప్రచారాలతో రాజకీయాలను దిగజారుస్తున్నారు. కరుడుగట్టిన నేరస్తులు ఆర్థిక ఉగ్రవాదుల్లా అవినీతి చేశారు. వాళ్ల కార్యకర్త వాళ్ల కారు కిందపడితే మానవత్వంతో ఆస్పత్రికి తీసుకెళ్లాలి. సామాజిక స్పృహతో వ్యవహరించి ప్రమాదానికి గురైన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకెళ్లాలి. కనీసం నిలబడకుండా, అతని మనుషులు ప్రమాదానికి గురైన వ్యక్తిని కుక్కపిల్లలా పక్కన పడేసి పోయారు. మృతుడి భార్యను పిలిపించి బెదిరించి రాజకీయ ప్రకటనలు చేయిస్తున్నారు. రాజకీయ ముసు గు వేసుకున్న రౌడీల్లా అరాచకాలు చేస్తున్నారు. ఇలా అరాచకాలు, అక్రమాలు చేస్తూ రాష్ట్రానికి పెనుసవాలుగా మారు తున్నారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. వారిని దూరంగా పెట్టాలి." అని సీఎం సూచించారు.

## విద్యుత్ ఘాతంతో మృతిచెందిన మునీశ్వర్ కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే నెలవల

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** విద్యుత్ ఘాతంతో మృతిచెందిన మునీశ్వర్ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ వెల్లడించారు. తుమ్మూరులోని మృతుడి నివాసం వద్దకు వెళ్లి మునీశ్వరయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి



సంబంధించి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా షామియాన వేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై టీడీపీ కార్యకర్త మృతిచెందడం చాలా బాధకరమన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన మునీశ్వర్ కుటుంబానికి టీడీపీ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వెల్లడించారు. మృతుడికి సంబంధించి ఇద్దరు కుమార్తెలకు ప్రభుత్వ రంగంలో ఏదైనా ఉద్యోగం కల్పించేలా తప్పకుండా చర్యలు చేపడుతామన్నారు. మృతునికి సంబంధించి ఒక కుమార్తె బీఫార్మసి పూర్తి చేసి ఉన్న రోహితకు వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగం కల్పించేందుకు తనవంతు కృషిచేస్తామన్నారు. అదేవిధంగా సాఫ్ట్వేర్ చదువుతున్న రెండవ కుమార్తె బిందుకు కూడా ఆమె చదువు పూర్తి అయిన వెంటనే ఉద్యోగం కల్పించేలా పార్టీ తరపున కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ కుటుంబానికి మొదటగా రూ 50వేల నగదు అందించి అంత్యక్రియలు జరుపుకునేలా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, టీడీపీ నాయకులు నెలవల రాజేష్, పసల గంగాప్రసాద్, పార్థసారధి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబుది : ఎమ్మెల్యే గాలి భాను



**నగరి, మేజర్ న్యూస్:** ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చాం త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు డబ్బులు ఇస్తాం నగరి మండలం లో 21 కోట్లు అభివృద్ధికి ఖర్చు చేసాం, సంక్షేమం కోసం 200 కోట్లు వరకు ఖర్చు పెట్టాం నగరిలో గుంతలు లేని రోడ్లుగా మార్చాం అని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. నగరి రూరల్ మండలం ఎం. కొత్తూరు లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చ సి ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం ఇప్పటికే ఉచిత గ్యాస్,తల్లికి వందనం, ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ అమలు చేస్తాం. వచ్చే నెల 15వ తేదీ నుంచి మహిళలలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం. పింఛన్లు 4 వేలు,6 వేలు,10,వేలు,15 వేలు ఇస్తున్నాం ప్రతి ఒక్కరికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుంది. రాష్ట్రంలో ఎక్కడ కూడా గుంతల రోడ్లు లేవు గుంతల రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు వేయడం జరిగింది. జగన్ హయాంలో రాష్ట్రం 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళింది.


## ప్రజాదర్బార్ రద్దు

**- చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమ షెడ్యూల్ కారణంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వారి కార్యాలయం "ప్రజా దర్బార్‌లో "ప్రతి శుక్రవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రతిరోజు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో సాధించిన విజయాలను వివరిస్తున్నారు. ఇదే సమయంలో ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం షెడ్యూల్ ముగిసిన అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందన్నారు. చిత్తూరు నియోజకవర్గ ప్రజలు పైవిషయాన్ని గమనించాలని కోరారు.

## శ్రీ కిరాత వైష్ణవిగా అమ్మవారు



**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదీపట్ల గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో వారాహి నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజున అమ్మవారు శ్రీ కిరాత వైష్ణవి గా దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న వారికి ప్రయోగ బాధలు మరియు దుష్ట గ్రహ పీడ నిర్మూలన కలుగును. అలాగే ఆలయంలో ఉన్న నాగ భైరవ స్వామికి అష్టమి సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ఉదయాన్నే ఆలయ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకం చేశారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రథంపై ఊరేగిన ద్రౌపతి సమేత ధర్మరాజు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాలు గురువారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పుష్కరి నుండి తీర్థం తీసుకుని వచ్చి అభిషేక నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం వెంకటేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద భాగవతా దారిని రెడ్డమ్మ వారిచే హరికథలు నిర్వహించారు. రాత్రి వీధి నాటకం వెంకటేశ్వర నాట్య కళామండలి కిరణ్ కుమార్ వారిచే వీధి నాటకం నిర్వహించారు. ఆలయము చుట్టూ గ్రామం పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్య క్షులు రవిరెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, ఉభయదారులుగా కరుణిక కులస్తులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామాలు అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు పంచాయతీలో సుపరి పాలనలో తొలి అడుగు 15 రోజులు క్రితం, వైట్ పేపర్ ద్వారా కూడా పూర్తి చేసిన వాగ్దానాలను, ముఖ్యమైన అభివృద్ధి పనులను టీడీపీ నాయకులు ప్రజలకు వివరించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. సుధీర్ రెడ్డి. టీడీపీ కార్యకర్తలు గ్రామ ప్రజలకు గత ఏడాది కాలంలో రాష్ట్రం నియోజకవర్గంలో జరిగిన ప్రధాన అభివృద్ధి పనులు గురించి వివరించారు. ప్రజలు నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి,వాటి పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, యువ నాయకుడు ఐటి మంత్రి నారా లోకేష్ మార్గ దర్శకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అనేక సమస్యలు పరిష్కరించబడి, 'సూపర్ సిక్స్ ప్రణాళికలో భాగంగా అనేక వాగ్దానాలను నెరవేర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు. జయచంద్ర నాయుడు, కన్నాలి ప్రతాప్ రెడ్డి,కొన్నలి రమేష్, గుర్రప్ప, కుమారస్వామి,కమల్, సునీల్, గోపి, చంద్రారెడ్డి, భాస్కర్ నాయుడు, భాస్కర్, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో గ్రీన్ ఇండియా మిషన్




**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం జయరాంరావు వీధి శ్రీ చైతన్య స్కూల్లో గ్రీన్ ఇండియా మిషన్ ప్రోగ్రామ్ పేరుతో పిల్లలు చేత స్కూల్ ప్రాంగణంలో చెట్లు నాటించి గొగ్రీన్ క్లీన్ ఇండియా అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుకన్య మాట్లాడుతూ పిల్లలకి పర్యావరణ మార్పులను ఎదురుకునేందుకు వాతావరణంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు ఇది సహాయపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, డీన్ రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ మాధవి లత, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ గౌరీ, ఏవో శివకృష్ణ,అర్చన పాల్గొని విజయవంతం చేశారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించిన ఎంపిడిఓ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని కోగి లేరు గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను పెద్ద పంజాణి ఎంపిడిఓ బాలాజి గురువారం పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలో ఇంటింటా చెత్త సేకరణ గురించి, ప్లాస్టిక్ నివారణ గురించి , పంచాయతీ ద్వారా చేపడుతున్న పారిశుద్ధ్య నిర్వహణా కార్యక్రమాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ప్రతిరోజూ పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను అన్ని గ్రామాలలో చేపట్టాలని ఆయన సిబ్బందికి సూచించారు. త్రాగునీటి నాణ్యతా పరీక్షలను అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి, పంచాయతీసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ వివిధ గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయం



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రజల మనస్సుకు చేరే పాలన సుపరిపాలనలో తొలి అడుగు మాత్రమేనని తిరుపతి టౌన్ పరిశీలకులు గుజ్జుల పూడి విజయ్ కుమార్ నాయుడు అన్నారు. గురువారం తిరుపతి టౌన్ పరిధిలో సుపరిపాల నకు తొలిఅడుగు కార్యక్రమాన్ని టిడిపి నేతలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ తిరుపతి టౌన్ పరిశీలకులు ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు. ఆయనకి టౌన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తిరుపతి టౌన్ పరిధిలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పాలన విజయాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీ...

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** తిరుపతి లోనే బస్టాండ్ ఏరియా ప్రాంతంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు గురువారం ఆకస్మికంగా పలు హోటల్లో తనిఖీలు నిర్వహించారు. కొన్ని హోటల్లో పాచిపోయిన కుళ్ళిపోయిన ఆహార పదార్థాలను నిల్వ ఉంచడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటల్స్ నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు మాట్లాడుతూ తినే ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు ఫ్రెష్ గా వండాలని, రుచి కొరకు రంగు ఇతరత్రా కెమికల్స్ ని వాడుకూడదని, పెట్ కంట్రోల్ వాడుతూ హోటల్లో లోపల పరిసరాల ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి మద్దిలేటి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించొద్దు : కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించకుండా త్వరితగతిన ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారంలో భాగంగా గురువారం ఉదయం రెండవ వార్డులోని రాజీవ్ గాంధీ కాలని, గొల్లవాని గుంట, లీలామహల్ సమీపంలోని మధురానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సి.సి.రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, తవ్వి అలాగే వదిలేసిన రోడ్లు పూడ్చాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన పిర్యాదులను ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు సరైన సమయంలో సరఫరా చేయడం వంటివి అక్కడిక్కడే పరిష్కరించాలని అన్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, తిరిగి పిర్యాదులు రాకుండా మరమ్మత్తులు చేయాలని అన్నారు. అలాగే ప్రణాళికాబద్ధంగా పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, డి.ఈ.లు రమణ, శిల్పా, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ప్రారంభం



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** మండలంలోని చొక్కామడుగు గ్రామంలో గురువారం ఉదయం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఎస్ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ప్రారంభించారు గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆదేశాలతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలో ఏ ఏ సంక్షేమ పథకాలు వచ్చాయి అని ప్రతి ఇంటి వద్ద గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన ఒక సంవత్సరంలో తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దీపం పథకం యువతకు ఉద్యోగాల రైతు సంక్షేమం అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ పై వివరించారు. ఈ కార్యక్రమంలో గంధమనేని రాజశేఖర్ నాయుడు జీడి నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, బాలాజీ నాయుడు మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ పైనేని మురళి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం, కే యం రవి, యువత ప్రధాన కార్యదర్శి బాబు మాజీ సర్పంచ్ కుప్పయ్య, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగరాజు, బూత్ కన్వీనర్ గజేంద్ర, మారయ్య అరుణ్, మాధవ, చిన్నబ్బరాజు, ధనరాజ్ దివాకర్ జ్యోతిష్ గణేష్ గోపి నోమేష్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, విజయ్ రెడ్డి వెంకటేష్, రవి నాయుడు,మభు బాషా,దాము,రమేష్,వెంకటేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పైపులైన్ గుంతలు పూడ్చివేత

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** స్థానిక ఏర్పేడు – వెంకటగిరి రహదారిలో పైప్ లైన్ మరమతులు గాను గత కొద్ది. రోజులుగా కాలయాపన చేయడంతో ఏర్పేడు సర్పంచ్ శివయ్యకు తెలిసి తనకు తెలిసిన వెంటనే గురువారం గంటలకు తానే స్వయంగా వెళ్లి జెసిబి సహాయంతో ఆ పైపులైన్ గుంతలను పూడ్చివేసి చదును చేయడం జరిగింది.

## సుకన్యకు డాక్టరేట్



**తిరుపతి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని టి.సుకన్యకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వర్శిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ బి.రాజమాణిక్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె అదే విభాగానికి చెందిన అధ్యాపకులు ఆచార్య ఎస్.కిశోర్ పర్యవేక్షణలో "ఎవాలుయేషన్ ఆఫ్ బయోకెమికల్ పెరామీటర్స్ ఇన్ స్ట్రెప్టొజొటొసిన్ (ఎస్టిజడ్) ఇండ్యూజ్డ్ టైప్ టు డయాబెటిక్ ర్యాట్ అసోసియేటెడ్ విత్ ది ట్రీట్మెంట్ ఆఫ్ మెట్ ఫార్మిన్ అలాంగ్ విత్ మెగ్నీషియం అండ్ విటమిన్ డి" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఇందుకుగాను సుకన్యకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు అధ్యాపకులు, పరిశోధకులు అభినందనలు తెలియజేశారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



**తడ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అక్కంపేట గ్రామంలో గురువారం వివాహిత శిల్ప (25) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని మృతి చెందింది ఆమె చిత్తూరు జిల్లా కుప్పం ప్రాంతానికి చెందినవారు విషయంం తెలుసుకు మృతురాలి బంధువులు అక్కకంం ఆందోళనకు దిగారు అక్కంపేట వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి న్యాయం కోరారు దీంతో రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది విషయంం తెలుసుకన్న తడ పోలీసులు అక్కడి చేరుకుని పరిస్థితి నియంత్రించారు అక్కడినుండి వివాహిత శిల్ప బంధువులు తడ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు ఆమె భర్త అత్త మామ ఆడపడుచు కలిసి ఉరివేసి చంపారంటూ బంధువులు ఆరోపిస్తున్నారు శిల్పకు న్యాయం చేయాలని నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు తడ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు మృతికి గల కారణాలు పోలీసులు విచారణ నిర్వహిస్తున్నారు. తడ ఎస్సై కే కొండప్ప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# 9న లేబర్ కోడ్స్ రద్దుకు దేశవ్యాప్త సమ్మె

**– కరపత్రాలు విడుదల చేసిన ఆప్కాస్, కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ**



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ, ఆప్కాస్ సంస్థల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు మద్దత్తుగా గురువారం ఎస్వీయూలో కరపత్రాలను ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర, అప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చిన్నబాబు, ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గండికోట నాగవెంకటేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు, చట్టాలు వర్తించని కార్మికులు అందరూ కూడా బానిసత్వంలోకి నెట్టబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో కార్మికులకు రక్షణ, ఆరోగ్య భద్రత, పనిగంటలు, వారాంతపు సెలవులు, ప్రత్యేక సెలవులు తదితర హక్కులను కోల్పోతారన్నారు. ఈ లేబర్ కోడ్స్, కార్మిక హక్కులపై దాడి జరినటేటనని మండిపడ్డారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చినా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం కోర్టు దిక్కారమేనన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇందులో ఎస్వీయూ వర్క్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజేంద్ర, కార్యదర్శి మురగయ్య, కోశాధికారి గణేష్, కమిటీ సభ్యులు రవి పాల్గొన్నారు.



# ఎగ్జామినేషన్ డీన్‌గా అనురాధ నియామకం

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగపు అధ్యాపకురాలు ప్రొఫెసర్ అనురాధ వర్సిటీ ఎగ్జామినేషన్ డీన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు డీన్‌గా కొనసాగిన ప్రొఫెసర్ జీవన్ జ్యోతి రెండు ఏళ్లు పాటు ఆ పదవిలో కొనసాగారు. ఈ సందర్భంగా ఆమె నుంచి ప్రొఫెసర్ అనురాధ బాధ్యతలు స్వీకరించారు.

# బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా ఎస్.ముని సుబ్రహ్మణ్యం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా ఎస్.ముని సుబ్రహ్మణ్యం నియమితులైనారు. మంగళవారం విజయవాడలో ముని సుబ్రహ్మణ్యంను జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా ప్రకటించడం పట్ల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎస్.ముని సుబ్రమణ్యంని ప్రకటించడంతో ఆయనకు చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు..

# సుపరి పాలనలో తొలి అడుగు టిడిపి ఇంటింట ప్రచారం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం హయాంలో నే అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు అన్నారు. మండలం కమ్మపల్లి పంచాయతీ నందు సుపరిపాలనలో పార్టీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదవారు కూలీల కోసం 203 అన్న క్యాంటీన్ల లో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, కోర హరిప్రసాద్ నాయుడు, సి వి ప్రసాద్, మధుసూదన్ రెడ్డి, నీలకంఠ చౌదరి, మురళి నాయుడు, ముని రామిరెడ్డి, సురేంద్ర నాయుడు, ధనంజయ రెడ్డి, సి, రవి, బాల ప్రసాద్, మధు నాయుడు, బాలకృష్ణ, మనీ నాయుడు, మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్‌లో గెస్ట్ లెక్చరర్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**పుత్తూరు, మేజర్ న్యూస్:** ఎస్ఆర్ ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న హిస్టరీ ఇంగ్లీష్ సబ్జెక్టులు బోధించుటకు అర్హులైన వారు గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపాల్ రెడ్డి తెలిపారు. అయితే సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, ఈనెల 5వ తేదీలోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 375 రూపాయలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వనట్లు తెలిపారు.

# విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ సాయి కిరణ్ కుటుంబానికి అండగా ఎల్బీ ఫౌండేషన్ అధినేత లోకేష్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పట్టణంలో నవాబుపేటకు చెందిన విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ సాయి కిరణ్ అనారోగ్యం కారణంగా మృతి చెందారు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ భగవంతుడు ఆ కుటుంబానికి అండగా నిలవాలని విజయ్ దేవరకొండ ఫ్యాన్స్. ఎల్పీ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారి కుటుంబానికి అండగా ఉంటామని వారి తల్లిదండ్రులకి భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నితీష్, లీల రమేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



**నాయుడుపేట,మేజర్ న్యూస్:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ నిండుప్రాణం బలైన సంఘటన నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మహాలక్ష్మమ్మ నగర్ కాలనీలో చోటు చేసుకుంది. టీడీపీ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మమ్మ నగర్ కాలనీలోని లేదోటమ్మ ఆలయం వద్ద షామియాన వేస్తున్న క్రమంలో 33 కేవీ విద్యుత్ లైన్లు తగలడంతో తుమ్మూరు ప్రాంతానికి చెందిన కందుకూరి మునిశేఖర్(45) మృతిచెందాడు. తుమ్మూరు ప్రాంతంలోని ఓ హైరెస్ దుకాణం మునిశేఖర్ కూలీగా పనిచేసుకుంటున్నాడు. మృతుడికి భార్య లలితతో పాటు రోహిత, బిందు అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మహాల క్ష్మమ్మ నగర్ ప్రాంతంలో విద్యుత్ లైన్‌లు చెతికందే ఎత్తులో ప్రమాదకరంగా మారి ఉన్నాయని పలుమార్లు స్థానికులు విద్యుత్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్ర అభివృద్ధి : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరుప్రతినిధి మేజర్‌న్యూస్ :** సీఎం చంద్రబాబునాయుడు తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని రెండవ రోజు గురువారం సాయంత్రం చిత్తూరు నగరపాలక పరిధిలో 5, 6 వార్డుల్లో నిర్వహించారు. సంజయ్ గాంధీనగర్ కాలనీలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలను, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి, చిత్తూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపై కరపత్రాల ద్వారా వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం చేసిన మంచి పనులను ప్రజలకు తెలియ చెప్పాలనే బాధ్యతాయుతమైన ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ప్రజల్లో సంతృప్తి, సంతోషకర భావన కలుగుతుందని, ప్రజలు ఎంతో సంతోషంగా తమను ఆహ్వానించి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, నియోజకవర్గ పరిశీలకులు మారుతి, తెదేపా నాయకులు వి. సురేంద్ర కుమార్, కాజూరు బాలాజీ, క్లస్టర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాందాస్ అధవాలేకు బీజేపీ నేతల ఘన స్వాగతం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వము అలింకో ద్వారా వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, తదితర ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి గురువారం చిత్తూరు నగరానికి విచ్చేసిన కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి రాందాస్ అధవాలేకు జిల్లా బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా నియోజకవర్గ బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు చిట్టిబాబు మీడియా తో మాట్లాడుతూ రాందాస్ అధవాలే రాజకీయాలలో సుదీర్ఘ కాలం ఉంటూ ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు.





# వైభవంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవాన్ని శ్రీవారి మెట్టు సమీపంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకుంది. అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బళ్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకువస్తారు ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాలు భజనలు, కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, తదితర అధికారులు, శ్రీవారి సేవకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# కురుగొండ్ల ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా వెంకటగిరి పట్టణము లోని 1వ వార్డ్, బంగారుపేట నందు ప్రారంభించిన శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించిన కురుగొండ్ల రామకృష్ణ. ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీసిన కురుగొండ్ల రామకృష్ణ. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, రాష్ట్ర, నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గం, పట్టణ మహిళ కమిటీ సభ్యులు,పట్టణ కమిటీ సభ్యులు, యువత, కమిటీ సభ్యులు, స్థానిక వార్డ్ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారధ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సేవారంగం బలోపేతంతోనే తిరుపతి అభివృద్ధి

## – ఎమ్మెల్యే ఆరణి, కమిషనర్ మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సేవారంగం బలోపేతంతోనే తిరుపతి సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. తిరుపతి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కమిటీ సమావేశం గురువారం ఉదయం కార్పొరేషన్ సమావేశమందిరంలో ఛైర్మన్ అయిన ఎమ్యెల్యే ఆరణి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. వికసిత్ భారత్ 2047 నాటికి నియోజకవర్గం ఏవిధంగా ఏఏ రంగాల్లో అభివృద్ధి జరుగుతుందనే అంచనాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వార్డు కార్యదర్శులు వివరించారు. 2029 నాటికి 10 మార్గదర్శకాల అమలుతో తిరుపతి అభివృద్ధిలో కీలక మైలురాయిని చేరుకోవడం సాధ్యమని కమిటీ వైస్ ఛైర్మన్, కన్వీనర్, కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. జీరో పావర్టీని సాధించడం కోసం పి-4 విధానాన్ని అమలు చేయడంలో మార్గదర్శకులదే కీలకమని ఆమె చెప్పారు. మార్గదర్శకులకు తోడు బంగారు కుటుంబీకులను సమావేశానికి ఆహ్వానించారు. దీంతో నేరుగా బంగారు కుటుంబ సభ్యుల ఆవేదనను మార్గదర్శకులు విని తమ వంతు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. తిరుపతి నియోజకవర్గంలో ఏడువేల మంది బంగారు కుటుంబాలను గుర్తించారు. స్వర్ణాంధ్ర 2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నిర్ణయించి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ను తయారు చేశారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ లు, ఏసిపి లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఈఏపీసెట్ నోటిఫికేషన్ విడుదల

**తిరుపతి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఈఏపీసెట్ కౌన్సిలింగ్ ప్రక్రియకు సాంకేతిక విద్యాశాఖ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. దీంతో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో ప్రవేశాల కోసం సుదీర్ఘకాలం వేచి చూసిన విద్యార్థులకు కాస్త ఊరట లభించినట్టైంది. విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా ఈనెల 7 నుంచి 16వ తేదీ వరకు రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపుకు అవకాశం ఇస్తూ 18వరకు వెబ్ ఆప్షన్లకు ఎంట్రీకి అవకాశం కల్పించనున్నారు. 22న సీట్ల కేటాయింపు జాబితాను విడుదల చేయనున్నారు. 23 నుంచి 26వ తేదీవరకు సీట్లు కేటాయించిన కళాశాలలో విద్యార్థులు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. ఆగష్టు 4వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. మే 21 నుంచి 27వరకు ఈఏపీసెట్ (ఎంసెట్) పరీక్షలు నిర్వహించగా జూన్ 8న ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాలు విడుదలై సుమారు నెల రోజుల తర్వాతా కౌన్సిలింగ్ ప్రక్రియ చేపడుతుండటం గమనార్హం.

# కుప్పంలోని డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనా



## - వైద్యారోగ్య రంగంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ గేమ్ ఛేంజర్
## - గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో టాటా డిజినెర్వ్ సెంటర్

ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలను డిజినెర్వ్ సెంటర్‌తో అనుసంధానించారు. అనంతరం పీహెచ్సీలకు చెందిన హెల్త్ ఆఫీసర్లతో వర్చువల్ గా చంద్రబాబు సంభాషించారు. వైద్య సేవల్ని మరింత విస్తృతం చేసేందుకు వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచనలు జారీ చేశారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తాం. ఆ తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తాం. ఆయుష్మాన్ భారత్ తో పాటు ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని కూడా సమన్వయం చేస్తాం. వ్యక్తుల హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేయడంతోపాటు.. మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నాం. కుప్పంలో అమలు చేస్తున్న డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనాగా మారుతుంది. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా వైద్య రంగంలో అత్యుత్తమ సాంకేతికతను కూడా సమన్వయం చేస్తాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఆధునిక పరిజ్ఞానాన్ని కూడా దీనికి అనుసంధానిస్తాం. డిజినెర్వ్ సెంటర్ తో ఏఎన్ఎంలు, అంగన్వాడీలతోనూ అనుసంధానం చేయాలి." అని సీఎం అన్నారు.

**టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించండి**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వైద్య ఖర్చులు తగ్గించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. బడ్జెట్లో వైద్యారోగ్యానికి రూ.19 వేల కోట్ల వ్యయం అవుతోందని టెక్నాలజీ వినియోగం ద్వారా దీన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. "డేటా లేక్ ద్వారా, డేటా కలెక్షన్ ద్వారా వ్యక్తులకు అందించాల్సిన చికిత్సకు అవసరమైన ఔషధాలను కూడా అందించొచ్చు. ప్రివెంటివ్ హెల్త్, రియల్ టైమ్ మోనిటరింగ్ లాంటి అంశాలను పరిశీలించాలి. కాస్ట్ ఎఫెక్టివ్ వేరబుల్స్ ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని కూడా నిరంతరం తనిఖీ చేసేలా కార్యాచరణ చేపట్టండి. మొబైల్ మెడికల్ యూనిట్స్ ద్వారా ప్రతీ మూడు నెలలకూ రక్త పరీక్షలు నిర్వహించాలి." అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.



**దశలవారీగా రాష్ట్రంలో డిజినెర్వ్ సెంటర్ సేవలు**

కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటైన రాష్ట్రంలోని తొలి డిజినెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలు అనుసంధానం అయ్యాయి. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాల నుంచి డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రజలు వినియోగించుకోనున్నారు. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆస్పత్రి- 13 పీహెచ్సీలు, 92 విలేజ్ హెల్త్ సెంటర్లను అనుసంధానించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు అందించనుంది. సకాలంలో రోగ నిర్ధారణ, వైద్య నిపుణుల అప్పాయింట్మెంట్, వ్యక్తిగత కౌన్సిలింగ్ తదితర సేవల్ని డిజిటల్ నెర్వ్ సెంటర్ అందించనుంది. వర్చువల్ విధానంలోనూ రోగికి వైద్య నిపుణుల్ని అందుబాటులోకి తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటు కలుగనుంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలు, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానం కూడా నెర్వ్ సెంటర్ ద్వారా చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. రోగనిర్ధారణ, ఆరోగ్య సేవలు, స్క్రీనింగ్ టెస్టులు, తదుపరి అంశాలు కూడా ఫాలో అప్ ఉండేలా డిజి నెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు సేవలు అందుతాయి. ప్రజారోగ్యానికి సంబంధించి అన్ని వివరాలను ఒక్క చోట చేర్చేలా డిజి నెర్వ్ సెంటర్ తొలివిడతగా కుప్పంలోనూ, రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను అందుబాటులోకి ప్రణాళిక రూపొందించారు.



# ఎన్నికల హామీలను నెరవేరుస్తాం.. / ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్ :**



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మంగళం తిరుమల నగర్ నందు రెండవ రోజు గురువారం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సుపరిపాలన కు తొలి అడుగు కార్యక్రమంలో పంచాయతీలోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పంచాయతీలోని సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా పంచాయతీలోనే సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని ప్రజలకు తెలియజేశారు. ఇప్పటివరకు చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన కార్యక్రమాలను వివరిస్తూ, నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ల తో సమీక్షా సమావేశం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** ఏపీ సచివాలయంలోని నుంచి పి బి4, పాజిటివ్ పర్సెప్షన్, అన్యువల్ క్రెడిట్ లైవ్ హుడ్ యాక్షన్ ప్లాన్ అండ్ మైక్రో క్రెడిట్ ప్లాన్, ఫేషియల్ రికైసేషన్, రిలయన్స్ సి బి జి ప్రాజెక్ట్ ల్యాండ్ అక్విజేషన్ సోలార్ ప్రాజెక్ట్, మూన్సూన్ ప్రిపరేషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం సాయంత్రం తిరుపతి జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా లో మునిసి పల్ కార్పొరేషన్ లలో కమిషనర్లు అందరూ వెళ్లి మునిసిపల్ పరిధిలో పరిశీలించాలని పారిశుద్యం ప్రజలకు అవగాహనా కల్పించాలని అలాగే నగర పాలక సంస్థ లలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలోని అన్ని కార్పొరేషన్లను తనిఖీ చేస్తామని పారిశుద్యం ప్రజలకు అవగాహనా కల్పిస్తామని అలాగే నగర పాలక సంస్థ లలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలా దేవి, సిపిఓ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఎపిడి శోభన్‌బాబు, ఏపీ ఎస్పీ డీసీ ఎల్ అధికారి, లీడ్ బ్యాంకు మేనేజర్ రవికుమార్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్









## వైభవంగా సాయిబాబా ఆలయంలో పాలాభిషేకం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు ఆలయంలో పాలాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం ఆలయ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు లత బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, ఉప కోశాధికారి గౌతమ్ రాజు కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించండి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** పంచాయతీలలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులు, మరియు తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ పారిశుద్ధ కార్మికులు సంక్షేమ సంఘం రిలేటెడ్ పివిఎఫ్ తిరుమల లో పారిశుద్ధ్య కార్మికులు ఇంచార్జ్ పాముల సెంథిల్ కుమార్ రాష్ట్ర అధ్యక్షుడు బహుజన సమాజ్ పార్టీ బందెల గౌతమ్ కుమార్ ని పూర్వంగా కలిసి కార్మికులు సమస్యలు ఎక్కువగా ఉంది సంఘం అధ్యక్షులు హరిప్రియ సమస్యలని మీరే పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చెప్పారు తిరుమలలో ఉన్న కార్మికులు తప్పకుండా సెందిల్ కుమార్ వాళ్లకి అండగా ఉండాలని స్టేట్ ప్రెసిడెంట్ కి దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలుగా ఎక్కువగా అయిపోతా ఉంది అని చెప్పారు ఇట్లు సంగం ఉపాధ్యక్షులు పివి జ్యోతి పివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామాలలో వివరించాలి పరిశీలకులు సప్తగిరి ప్రసాద్

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో చేపట్టి మండలంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు వాటి గురించి ప్రతి ఒక్కరికి వివరించాలని పరిశీలకులు సప్తగిరి ప్రసాద్ అన్నారు. కార్వేటినగరం స్కంద పుష్కరిణి వద్ద తెలుగుదేశం పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షు లు చంగ్రా యాదవ్ అధ్యక్షతన జరిగింది. అనంతరం పరిశీలకు మాట్లాడుతూ గతంలో బూత్ కమిటీ గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. వాటికి సంబంధించి ఆయన వివరాలను గ్రామసభలో వివరించారు. ఏదైనా గ్రామ కమిటీలో అభ్యంతరాలు ఉంటే జిల్లా స్థాయికి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. పరిశీలకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి జనార్దన్ రాజు, బీసీ సెల్ నాయకులు రవి యాదవ్, మాజీ పార్టీ అధ్యక్షులు వాసుదేవ రెడ్డి, ఈశ్వర్, రమేష్, మాజీ ఉపాధ్యక్షులు రవికుమార్, తిరుమలనాద్ ,రాజా, రాధాకృష్ణ యాదవ్, వెంకట ముని, కృష్ణాపురం అధ్యక్షులు అన్నామలై, సురేష్ రాజు, గణేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# రాష్ట్రం లో సమగ్ర సాంస్కృతిక విధానం తీసుకు రావాలి

**– ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య డిమాండ్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** మనిషి జీవన విధానం ఆలోచనలు, ఆచారాలు, అలవాట్లు, కట్టుబాట్లు, మతం ,సాంప్రదాయాలు, కళా సాహి త్యాలు, స్వరూపమే సంస్కృతి అని దీనిని చాటి చెప్పేందుకు సమగ్ర సాంస్కృతిక పాలసీని ప్రభుత్వం ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య విజ్ఞపి చేశారు. గురువారం తిరుపతి లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా సమితి ఆధ్వర్యంలో రెండో రోజు పాటల శిక్షణ తరగతులు సందర్భంగా జిల్లా కార్యదర్శి జె నాగరాజు అధ్యక్షత న ముగింపు సభ జరిగింది. ఈ సభ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ 1943 లో ముంబాయి నగరంలో ఆవిర్భవించిన ఇప్టా నాటి నుంచి నేటి వరకు కళ కళ కోసం కాదు ప్రజల కోసం అనే నినాదంతో సమాజాన్ని సరైన మార్గం లో నడిపించేందుకు కృషి చేస్తుందన్నారు . ప్రజల కష్టాల నుంచి పుట్టినవే ప్రజా కళలని ఆ కళల ద్వారా ప్రజల కష్టాల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కూడా సంస్కృతి లో భాగమే నన్నారు. సమాజం లోని అభ్యుదయ భావాలు కలిగిన వారంతా కమ్యూనిస్టు భావాలు కలిగిన వారేనని అన్నారు. రాష్ట్రంలో అనేక కళా సంస్థలు ఉన్నాయని ఆ కళాకారులకు తగిన ప్రాధాన్యత లేకపోవడం బాధాకరమన్నారు . రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్ మాట్లాడుతూ పాట పదునైన ఆయుధమని ఆ పాట ను ఆగస్టు లో ఒంగోలు జరుగుతున్న సిపిఐ రాష్ట్ర మహాసభలలో పాడాలని దేశంలో జరుగుతున్న దోపిడీ అవినీతి అరాచకాలకు వ్యతిరేకంగా సమాజాన్ని మార్చు కోసం పాటే ప్రధానమని తెలియజేశారు . గ్రామ గ్రామాన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి విస్తరణకు జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో పనిచేయాలని సూచించారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ ప్రజానాట్యమండలి కళాకారులు ప్రజా ఉద్య మాలకు ముందుంటారని పాట లేని ఉద్యమం ఎక్కడా చూడలేమని అన్నారు అలాంటి ప్రజానాట్యమండలి కళాకారులను కాపాడుకోవా ల్సిన బాధ్యత అన్ని ప్రజాసంఘాలపై ఉంటుందని ఈ కళాశాల బతికించుకోవడానికి మేము కూడా సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా ఇన్చార్జి ఎస్ గురప్ప మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో రెండు రోజులపాటు శిక్షణ శిబిరంలో పాల్గొని మంచి పాటలు నేర్చుకున్న కళాకారులు అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారులత జిల్లా కళాకారులు హరిబాబు దప్పుసూరి నాగభూషణం ప్రజా చైతన్య జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నారాయణదాసు, ముకుంద తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం సెంట్రల్ పార్క్ అభివృద్ధిపై ప్రజా సూచనల సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం సెంట్రల్ పార్క్ అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించే ఉద్దేశంతో కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4:00 గంటల నుండి 6:00 గంటల వరకు కుప్పం పార్క్ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, డా. సురేష్ బాబు, గౌనివారి శ్రీనివాసులు, రాజ్ కుమార్, శెల్వరాజా, కడ సలహాదారు కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు, మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ వైస్



చైర్మన్ పి.ఎస్. మునిరత్నం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల అభిప్రాయాలను నేరుగా పాలనలోకి తీసుకురావడం పట్ల ఎల్లప్పుడూ నిబద్ధత చూపుతారు. అదే స్ఫూర్తితో కుప్పం సెంట్రల్ పార్క్ అభివృద్ధికి ముందుగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం ఎంతో అవసరం. ప్రతి ఒక్కరి సూచనను గౌరవంగా పరిగణించి, పార్కును ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

## తప్పుడు ప్రచారం చేయడం వైసీపీకి తగదు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మండలంలోని తుమ్మింద గ్రామానికి చెందిన ఓ రైతుకు సంబంధించి ఒక ఎకరా పొలంలోని మామిడి చెట్లను తొలగించారని తప్పుడు సమాచారం ఇవ్వడం విడ్డూరంగా ఉందని టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు మరియు రైతుల సమన్వయంతో కేజీ 12 రూపాయలకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. కానీ జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యం గత ప్రభుత్వంలో నిల్వ ఉన్న జ్యూస్ మార్కెట్లో అమ్ముడు పోనందు వలన ఈ సంవత్సరం మామిడి 12 రూపాయలకు కొనుగోలు చేయడం కాదని వారు అధికారులకు తెలిపారు. కొన్ని జ్యూస్ ఫ్యాక్టరీలు మూసివేయడం జరిగినది. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఉద్యాన శాఖ, ఆర్డీవో, తహశీల్దార్, ఎంపీడీవోలను సమన్వయం చేసుకొని రైతుల పండించిన మామిడి పంటను కొనుగోలు చేయవలసినదిగా ఆదేశించారు. ఈ సంవత్సరం అధిక శాతం మామిడి పంట రావడం, పక్క రాష్ట్రంలోని మామిడి తక్కువ ధరలకు ఫ్యాక్టరీలకు సరఫరా చేయడం వలన కూడా ప్రభుత్వము మామిడి పంట గిట్టుబాటు ధర లేనందు వలన రెండు రూపాయల 50 పైసలకు కేజీ ప్రభుత్వము రైతులకు ఇవ్వడం జరిగినది. ప్రస్తుతం కూడా రైతులకు నాలుగు రూపాయలకి ప్రభుత్వం వారు ఇస్తున్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం ఏ సంవత్సరమైనా ప్రభుత్వము నుండి రైతులకు రూపాయ అయినా ఇచ్చినారా... ప్రభుత్వ అధికారులు వెంటనే అతని పొలంలోని తొలగించిన చెట్లను పరిశీలించ వలసినదిగా కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో చిత్తూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ అధ్యక్షులు మేషాక్, అనంతపురం సర్పంచ్ శ్యామ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కంద స్వామిలు పాల్గొన్నారు.

## ఉచిత స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్‌ను జయించండి

**– వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణారెడ్డి**

**–పారవోలు, జంగాలపల్లి గ్రామాల్లో పింక్ బస్సుల సేవలు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో పింక్ బస్సుల ద్వారా నిర్వహిస్తున్న ఉచిత స్క్రీనింగ్ కార్యక్రమాల ద్వారా అవగాహన పెంచుకుని క్యాన్సర్‌ను జయించాలని వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణారెడ్డి కోరారు. వెంకటగిరి మండలం బంగారుపేట పిహెచ్ సి పరిధిలోని పారవోలు, జంగాలపల్లి గ్రామాల్లో గురువారం ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్



స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

**పింక్ బస్ క్యాంపులు జరిగే ప్రాంతాలు:**

**జులై 4న పాలకోట, సోమసానిగుంట.**

స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారి డాక్టర్ జీనీత, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, ఎంపిపి టి.తనూజ, కార్యదర్శి బాలకృష్ణ, స్థానిక నాయకులు టి.రామచంద్రయ్య, కె.వీరాస్వామి, ఎస్.మురళి, సూపర్వైజర్ సుశీలమ్మ, సిహెచ్ వోలు కె.మమత, వి.భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు కె.ఇంద్రాణి, ఆర్.సామ్రాజ్యం, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వము, అలింకో ద్వారా వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, తదితర ఉపకరణాల పంపిణీ కార్యక్రమం గురువారం చిత్తూరు పివికేఎన్ డిగ్రీ కళాశాలలో జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రివ రాందాస్ అధవాలే విచ్చేయగా, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ డా. దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడల్, వీఆర్వో కె.మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి కారణంగా కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిందని తెలిపారు. ప్రధానమంత్రి “సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్” “సబ్కా ప్రయాస్’ మంత్రాన్ని దీని కోసం గ్రహించి, భారతదేశం 75 ‘ఆజాదీ కా అమృత్ మహోత్సవ్’ను దృష్టిలో ఉంచుకుని, మా మంత్రిత్వ శాఖలోని వికలాంగుల సాధికారత విభాగం వికలాంగుల సామాజిక, సాంస్కృతిక, విద్యా మరియు ఆర్థిక సాధికారత కోసం వారి సమగ్ర అభివృద్ధిని నిర్ధారించే విధంగా వారికి సమ్మిళితమైన అందుబాటులో ఉండే వాతావరణాన్ని సృష్టించడానికి వివిధ కేంద్రీకృత పథకాలను అమలు చేస్తోంది. వికలాంగుల హక్కుల చట్టం, 2016 27.12.2016 నుండి అమలు చేయబడింది. దీని కింద వైకల్య వర్గాలను 7 నుండి 21కి పెంచారు. ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లను 3 శాతం నుండి 4 శాతానికి పెంచారు. ప్రభుత్వ సహాయంతో పనిచేసే ఉన్నత విద్యా సంస్థలలో రిజర్వేషన్లను 3 శాతం నుండి 5 శాతానికి పెంచారు. వికలాంగులకు అందుబాటులో ఉండే వాతావరణాన్ని కల్పించడానికి, మా ప్రభుత్వం సుగమ్య భారత్ అభియాన్ ను ప్రారంభించిందని, దీని కింద, దేశవ్యాప్తంగా 1314 ప్రభుత్వ భవనాలను అందుబాటులోకి తీసుకురావడానికి ఇప్పటివరకు రూ.563.85 కోట్లు విడుదల చేయబడ్డాయన్నారు. మొత్తం 35 అంతర్జాతీయ మరియు 55 దేశీయ విమానాశ్రయాలను అందుబాటులోకి తెచ్చారు. 709 రైల్వే స్టేషన్లు, 8695 బస్సులు మరియు 637 వెబ్సైట్లను అందుబాటులోకి తెచ్చారన్నారు. 19 ప్రైవేట్ న్యూస్ ఛానెల్లు పాక్షికంగా అందుబాటులో ఉన్న వార్తా బులెటిన్లను ప్రసారం చేస్తున్నాయి. 8.34 లక్షల పాఠశాలల్లో ర్యాంప్లు, హ్యాండ్రైల్లు మరియు అందుబాటులో ఉండే టాయిలెట్లు ఏర్పాటు చేయబడ్డాయని, 42,348 బస్సులను పాక్షికంగా అందుబాటులోకి తీసుకురావడం జరిగింది మరియు 8695 బస్సులను పూర్తిగా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని యాక్సెసిబుల్ ఇండియా ప్రచారం కింద 38 భవనాలకు రూ.29 కోట్ల 60 లక్షలు విడుదల చేయబడ్డాయన్నారు. విద్యా సాధికారత దిశగా, మా ప్రభుత్వం స్కాలర్షిప్ పథకం కింద 2.81 లక్షల మంది వికలాంగ విద్యార్థులకు రూ.921.50 కోట్ల విలువైన స్కాలర్షిప్లను అందించిందని, స్కాలర్షిప్ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పంపుతారన్నారు. ఆంధ్రప్రదేశ్లోని 7093 మంది వికలాంగులకు రూ.45.25 కోట్ల విలువైన స్కాలర్షిప్లను అందించారన్నారు. DDS పథకం కింద 3.84 లక్షల మంది లబ్ధిదారులు రూ.951.77 కోట్లకు పైగా ప్రయోజనం పొందారని, ఆంధ్రప్రదేశ్లో, రూ. 193.92 కోట్ల ద్వారా 60488 మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూరిందన్నారు. %ణణ=జ% పథకం కింద, 443 జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాలకు రూ.56.59 కోట్లు విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్లోని 28 %ణణ=జ%లకు రూ.5.02 కోట్లు విడుదల చేశారు.



నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక 2015 మార్చి 21 నుండి ప్రారంభించబడింది. ఇప్పటివరకు, 1.42 లక్షల మంది దివ్యాంగ విద్యార్థుల శిక్షణ కోసం రూ. 157.52 కోట్లు ఉపయోగించబడ్డాయన్నారు. ఆంధ్రప్రదేశ్, 1432 మంది దివ్యాంగులకు రూ. 1 కోటి 49 లక్షలతో శిక్షణ ఇచ్చారు. -దేశంలోని అన్ని దివ్యాంగజనుల కేంద్రీకృత డేటా బేస్ను రూపొందించడానికి యూ డి ఐ డి (ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు)ప్రాజెక్ట్ అమలు చేయబడిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలోని 777 జిల్లాల్లో యు డి ఐ డి ప్రాజెక్ట్ అమలు చేయబడిందన్నారు. ఇప్పటివరకు 1 కోటి 22 లక్షలకు పైగా యూ డి ఐ డి కార్డులు జారీ చేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్లో 9.59 లక్షల యుడిఐడి కార్డులు తయారు చేయబడ్డాయన్నారు. దేశంలో భారతీయ సంకేత భాషలో పరిశోధన మరియు శిక్షణ కోసం ఢిల్లీలో ఒక ప్రత్యేక సంస్థ స్థాపించబడింది. ఐ ఎస్ ఎల్ నిఘంటువు మొత్తం 10000 పదాలతో అభివృద్ధి చేయబడింది. ప్రస్తుతం దీనికి 2500 పదాలు జోడించబడ్డాయి. మరియు ఈ నిఘంటువును 10 భాషలలో కూడా అభివృద్ధి చేస్తున్నారు. https://divyangjan. depwd.gov.in/isirtc/ మొబైల్లో ఉంచుకోవడానికి ఐ ఎస్ఎల్ నిఘంటువు కోసం సైన్ లెర్న్ అనే యాప్ కూడా తయారు చేయబడింది. దీని కారణంగా బధిరులు ప్రయోజనం పొందుతున్నారు.1 నుండి ఇంటర్మీడియట్ వరకు ఉన్న పాఠ్యపుస్తకాలను ఐ ఎస్ ఎల్ గా మార్చడానికి ఎన్ సి ఈ ఆర్ టి తో ఒప్పందం కుదిరింది. దీని కింద, 1 నుండి 5 తరగతి వరకు ఉన్న పుస్తకాలు ఇప్పటికే అనువదించబడ్డాయి ప్రస్తుతం అనువాద పని భావన ఆధారంగా జరుగుతోంది, ఎన్ ఈ పి 2020 ఆధారంగా 1-3 తరగతికి చెందిన కొత్త ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలు కూడా ఐ ఎస్ల్ ఎగా మార్చబడ్డాయి ప్రత్యేక ఐ ఎస్ ఎల్ ఛానెల్ పీఎం ఈ విద్య ఛానల్ నంబర్ 31 లో ప్రసారం చేయబడుతున్నాయి. 6-8 తరగతి కోసం 180 కాన్సెప్ట్ వీడియోలను అభివృద్ధి చేసి ప్రచురించారు. 10వ తరగతి కోసం 500 కాన్సెప్ట్ వీడియోల లక్ష్యం పురోగతిలో ఉందన్నారు. దేశంలోని దివ్యాంగ క్రీడాకారులు ప్రపంచ స్థాయి శిక్షణ పొందగలిగేలా మరియు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం ద్వారా దేశానికి గర్వకారణంగా నిలిచే విధంగా గ్వాలియర్లో వైకల్య క్రీడా కేంద్రం స్థాపించబడింది. ఈ కేంద్రాన్ని గౌరవనీయులైన ప్రధానమంత్రి 2 అక్టోబర్ 2023న ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఉన్న అలింకో ను రూ.324.95 కోట్ల వ్యయంతో ఆధునీకరించారు, ఇది అలింకో ఉత్పత్తి సామర్థ్యాన్ని 2.5 రెట్లు పెంచిందన్నారు. %ూణ×ూ% పథకం కింద, 2014-15 నుండి 18,819 శిబిరాలు నిర్వహించబడ్డాయి మరియు 31.59 లక్షలకు పైగా దివ్యాంగజనులకు రూ. 2480. 74 కోట్లకు పైగా విలువైన సహాయక పరికరాలు పంపిణీ చేయబడ్డాయి, ఈ దిశలో 10 గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడా సృష్టించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్లో 446 శిబిరాలను నిర్వహించడం ద్వారా. రూ.127 కోట్ల 64 లక్షల విలువైన సహాయక పరికరాలు 1 లక్ష 18 వేలకు పైగా లబ్ధిదారులకు పంపిణీ చేయబడ్డాయి. అర్జున్ పోర్టల్ ద్వారా, దివ్యాంగజనులు ఇప్పుడు ఆన్లైన్ మోడ్ ద్వారా సహాయక పరికరాల కోసం సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్జున్ పోర్టల్ ద్వారా లబ్ధిదారులను నమోదు చేయడం ద్వారా, %ూణ×ూ% పథకం కింద పరికరాల పంపిణీలో పారదర్శకత ఉంది మరియు దివ్యాంగజనులు కోరుకున్న పరికరాలను పొందడంలో సులభతరం చేయబడింది. జాతీయ పయోశీ యోజన- భారతదేశంలోని సీనియర్ సిటిజన్ల జనాభా 10.38 కోట్లు, దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో 70 శాతం కంటే ఎక్కువ మంది సీనియర్ సిటిజన్లు నివసిస్తున్నారు, సీనియర్ సిటిజన్లలో ఎక్కువ శాతం 5.2 శాతం వృద్ధాప్యానికి సంబంధించిన ఏదో ఒక రకమైన వైకల్యంతో బాధపడుతున్నారు. ప్రభుత్వం ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించింది ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో, మా మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 1, 2017న ‘జాతీయ వయోశీ యోజనను ప్రారంభించింది, దేశంలోని సీనియర్ సిటిజన్లకు సరళమైన దైనందిన జీవితం సాధికారత కోసం కృషి చేస్తోందన్నారు. మా మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ‘ప్రధాన మంత్రి దివ్యశేఖ కేంద్ర’ను ప్రారంభించింది దీనిని వేగంగా విస్తరిస్తోంది. ఈ కేంద్రాల ద్వారా, మన సీనియర్ సిటిజన్లు ‘రాష్ట్రీయ వయోశ్రీ యోజన’ ప్రయోజనాలను కూడా పొందవచ్చు, చిత్తూరు శాసనసభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా చిత్తూరు నియోజకవర్గం లోని 60 సంవత్సరాలు దాటిన వయో వృద్ధులకు విభిన్న ప్రతిభావంతులకు ఉపకారణాలను అందించడం జరిగిందన్నారు.

## చిత్తూరు జిల్లా కి జగన్ మోహన్ రెడ్డి 9వ తేదీ రావడానికి స్థల పరిశీలన

**బంగారుపాలెం మేజర్ న్యూస్ :**



బంగారుపాలెం మండల కేంద్రంలోని మామిడి రైతులకు అండగా మాజీ ముఖ్యమంత్రి మరియు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 9న చిత్తూరు జిల్లాలోని పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యంలో పర్యటించనున్న నేపథ్యంలో స్థల పరిశీలన నిర్వహించిన తదుపరి రీజినల్ కో-ఆర్డినేటర్ మాజీ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి నేడు చిత్తూరు జిల్లా వైయస్ ఆర్ సీపీ ముఖ్య నేతలతో జగనన్న పర్యటన విజయవంతం చేసే నేపథ్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. కూటమి ఏడాది పాలన సందర్భంగా అబద్ధాలతో పండుగ చేసుకుంటున్న సీఎం చంద్రబాబుకు చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల కష్టాలు కనిపించడంలేదు. మార్కెట్లో కేజీ రూ.2 లకు కూడా ఎవరూ కొనుగోలు చేసే పరిస్థితిలేదు. దీనికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డే కారణమంటూ చంద్రబాబు తనకు నిత్యం భజనచేసే ఈనాడు, టీవీ-5 ద్వారా విషప్రచారం చేయిస్తున్నారు. తూతూ మంత్రంగా జిల్లా కలెక్టర్ తో సమావేశం నిర్వహించి ఫ్యాక్టరీలు కేజీ రూ.8కి కొనుగోలు చేయాలని చెప్పి వెళ్లిపో యారు. కానీ, ఫ్యాక్టరీలను ఒత్తిడి చేసి, పంటను కొనుగోలు చేయించడంలేదు. ఈ దారుణమైన పరి స్థితుల్లో రైతులు స్వచ్ఛందంగా మామిడి తోటలను నరికేస్తున్నారు. గిట్టుబాటు ధర కల్పించలేని దద్దమ్మ ప్రభుత్వం చంద్రబాబుది. దీంతో.. స్వయంగా మామిడి రైతులను కలిసి, వారి సమస్యలను తెలుసుకునేందుకు వైఎస్ జగన్ బంగారు పాళ్యెం మార్కెట్ కి రానున్నారని, రైతుల పక్షాన పోరాడేందుకు వైయస్ ఆర్ సీపీ . సమన్వయకర్త ఎక్స్ ఎమ్మెల్యే సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాజీ మంత్రి ఆర్కే రోజా మాజీ ఎంపీ రెడ్డప్ప ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి శ్రీకాళహస్తి సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి , గంగాధరనెల్లూరు సమన్వయకర్త కృపాలక్ష్మి , కుప్పం సమన్వయకర్త మరియు ఎమ్మెల్సీ భరత్ సత్యవేడు సమన్వయకర్త రాజేష్ , జడ్పి చైర్మన్ శ్రీనివాసులు ఎక్స్ ఎమ్మెల్యే లలిత థామస్. ఎక్స్ జడ్పీ చైర్పర్సన్ ఎంబి కుమార్. మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి వైస్ ఎంపీపీ శిరీష్.రెడ్డి ప్రవీణ్ రెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షులు దత్తాత్రేయ రెడ్డి .చిత్తూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు యూత్ అధ్యక్షులు గజేంద్ర డాక్టర్ భాగం మునిరాజు సోషల్ మీడియా శైలేష్ బాబు రఘుపతి రాజు చిన్న. విజయ్ రెడ్డి. వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని జూలై 5 న జిల్లా వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టండి

**పలమనేరు మేజర్ న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం షరతులకు తలవొగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగా లో తొక్కి ప్రజలపై విద్యుత్ భారలు మోపడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు గురువారం పలమనేరు నియోజకవర్గం సిపిఐ నాయకుల సమావేశంలో ప్రభుత్వాన్ని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం కాలంలోనే విద్యుత్ సద్దుబాటు పేరుతో కోట్ల రూపాయలు భారాన్ని ప్రజలపై మోపడం తగదు అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీల పెంపుదలను వ్యతిరేకించాలని, స్మార్ట్ మీటర్ల అడ్డుకోవాలని పిలుపునిచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలను పెంచి సామాన్య,మధ్య, తరగతి ప్రజలపై భారాన్ని మోపుడాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్దుబాటు ఛార్జీలను తగ్గించాలని స్మార్ట్ మీటరలనుఉపసంహరించుకోవాలని జూలై 5వ తేదీన చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో సిపిఐ కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టి విద్యుత్ అధికారులకు వినతి పత్రం సమర్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు పిలుపునిచ్చారు.సమావేశంలో సిపిఐ పలమనేరు నియోజకవర్గం కన్వీనర్ సి. చెన్నకేశవులు, కో -కన్వీనర్ బుర్ర మంజునాథ్ బాబులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీకాళహస్తి హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కలుషితమైన ఆహారం తిని అనారోగ్యం పాలైన హాస్టల్ విద్యార్థులను కాంగ్రెస్ నేతలు పరామర్శించారు. శ్రీకాళహస్తి పట్టణం తెలుగు గంగ కాలనీలో గల బీసీ బాలికలు హాస్టల్ విద్యార్థులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురికావడంతో స్థానిక ఏరియా హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం వారిని తరలించిన నేపథ్యంలో ఆసుపత్రి వద్దకు చేరుకుని వారిని పరామర్శించి ఘటనకు గల కారణాలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పేద విద్యార్థులు పట్ల బాధ్యతగా వ్యవహరించాలని మెరుగైన వైద్యం అందించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా, శ్రీకాళహస్తి మండల యువత అధ్యక్షులు నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చందు, చరణ్, సారధి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి యూటీఎఫ్ !



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో బదిలీలు పొందిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. మండల పరిధిలో బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు పూర్తి నెల (జూన్) జీతం పెట్టాలన్నారు. మూడు నెలలకు ఒకసారి కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా 2024 /25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ఐటీ షెడ్యూలను అందజేయాలన్నారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఎల్పిసి ఎస్సార్లు అందజేయాలన్నారు. డిఎస్సీ 2008 ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లకు సంబంధించి అదేవిధంగా ఎస్ఆర్లు అప్డేట్ చేయడం గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వీటితోపాటు ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయుల సెలవు పై వెళ్ళినప్పుడు డిప్యూటేషన్ గురించి పరిష్కరించాలని యూత్ మండల అధ్యక్షుడు సహదేవ సంఘ నాయకులు ఎంఈఓ కేశవరెడ్డి తిరుమలమ్మలకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లపై వేధింపులు మానుకోవాలి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న డ్రైవర్లపై మానసిక వేధింపులు మానుకోవాలని గురువారం ఎపిఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, ఉద్యోగులు వాకాడు డిపో గేట్ వద్ద మేనేజ్మెంటు తీరును ఖండిస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టారు. యూనియన్ నాయ కులు మాట్లాడుతూ డిపో మేనేజ్మెంటు మొండి వైఖరి నసించాలన్నారు. బిఎస్ సిక్స్ వాహ నాల పట్ల డ్రైవర్లకు ఎలాంటి శిక్షణ ఇవ్వకుండా ఆయిల్ పొదుపు చేయాలంటూ వేధింపు లకు గురి చేయడం దారుణమన్నారు. 1-2019 సర్క్యులర్ను వెంటనే అమలు చేయాల న్నారు. మహిళా ఉద్యోగుల కొరకు డిపోలో రెస్ట్ రూమ్, టాయిలెట్స్ తదితర వసతులు కల్పించాలన్నారు. విధుల్లో ఉన్న ఉద్యోగుల పట్ల అధికారులు వ మాట్లాడే తీరు మార్చు కోవాలన్నారు. సెలవుల అవసరమైన మహిళా ఉద్యోగుల పట్ల అధికారుల ప్రవర్తనా తీరు మారాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ చంద్రయ్య, ప్రెసిడెంటు సంపత్, జాయింటు సెక్రటరీ పోలయ్య, వర్కింగ్ ప్రెసిడెంటు అనిల్, ప్రచార కార్యదర్శి ప్రశాంత్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనం నడిపినా...మైనర్లకు వాహనాలు ఇచ్చినా కఠిన చర్యలు



**నగరి మేజర్ న్యూస్** నగరి పట్టణం లోని నాగలాపురం- నగరి రోడ్‌లోని దేశమ్మ గుడి ఆర్చ్ వద్ద వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. అందులో మైనర్లకు వాహనాలు నడపడంపైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది., అందులో మైనర్లు వాహనం నడపడాన్ని గుర్తించి వారి తల్లితండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది మరియు జరిమానా విధించడం జరిగింది.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పంచాయతీరాజ్ అతిథి గృహము నందు స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం యాక్షన్ ప్లాన్ గురించి నియోజకవర్గం అధికారులతో సమీక్ష సమావేశం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి నిర్వహించారు. ఈ సమావేశానికి 35 డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్పీలకు ట్యాబులను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ విద్యార్థులను ఎమ్మెల్యే పరామర్శ.



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బిసి బాలికల వసతి గృహం నందు ఫుడ్ పాయిజన్ అవ్వడంతో ముగ్గురు విద్యార్థులను ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం జాయిన్ చేయగా వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని, హాస్టల్‌లో సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయవలసిందిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు సుధీర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాకాడు 2 సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు 2 సచివాలయాన్ని గురువారం ఎంపీడీఓ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది యొక్క రిజిస్టర్లు మరియు పలు రికార్డులను తనిఖీ చేశారు. ఆధార్ సర్వీసులు పునః ప్రారంభించిన తర్వాత వాకాడు 2 సచివాలయంలో ఈ ఆధార్ సర్వీసుల సదుపాయం ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయడంపై మండల ప్రజానీకానికి అవగాహన కల్పించాల్సిందిగా, వీలైనంత వరకు ఎక్కువ సర్వీసులు చేయాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగినది. సచివాలయానికి వచ్చిన ప్రజలకి మర్యాదతో పనులను సకాలంలో పూర్తి చేయవలసిందిగా సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగినది, ప్రభుత్వం చేపడుతున్న సర్వేలు విషయంలో అలసత్వం వహించకుండా ఎటువంటి తప్పులు లేకుండా సకాలంలో పూర్తిచేసి మండలాన్ని జిల్లా పరిధిలో ప్రథమంగా నిలిపేలా చూడాలని సిబ్బందికి తెలియచేయడం జరిగింది, ప్రతి ఒక్క రిజిస్టర్ విధిగా మెయింటైన్ చేయ్యాలని, వ్యక్తిగత పనుల నిమిత్తం సచివాలయాన్ని విడిచివెళ్లాల్సిన పరిస్థితిని వచ్చినప్పుడు మూమెంట్ రిజిస్టర్లో తప్పనిసరిగా నమోదు చేసి సంబంధిత అధికారికి తెలియజేయాలని వారికి తెలిపారు. ఈ తనిఖీలో భాగంగా డిజిటల్ అసిస్టెంట్ మౌనిక పాల్గొన్నారు.



## జులై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**నగరి మేజర్ న్యూస్:** లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,కనీస వేతనం 26 వేల సాధనకై జులై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి. ఏఐటీయూసీ జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈరోజ నగరి సిపిఐ పార్టీ కార్యాలయం లో ఏఐటీయూసీ ముఖ్యుల సమావేశం ఏఐటీయూసీ పట్టణ నాయకులు రాజేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నేడు లేబర్ కోడ్స్‌గా మార్చి పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమను దోచిపెడుతున్నారని లేబర్ కోడ్స్ రద్దుచేసి, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 12వ పిఆర్సి అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల నిర్వహిస్తున్నటువంటి జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలి. దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను చట్టాలను తుంగలో తొక్కుతున్నాడని, దేశంలో కార్మికుల శ్రమతో సంపాదించిన దేశ ఆర్థిక సంపదను కార్పొరేట్లకు బానిసలుగా చేస్తున్నాడని వారు విమర్శించారు. దేశానికి వెన్నెముకగా ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని తన రాజకీయ ఆర్థిక మిత్రులైన ఆదాని అంబానీలకు కట్టబెడుతూ ప్రవేట్ పరం చేస్తున్నాడని ఇలాంటి వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని అన్నారు... దేశంలో కోట్లాది మంది అసంఘటితరంగ కార్మికులు, స్కీమ్ కార్మికులు కనీస వేతనాలకు దూరంగా కష్టపడి శ్రమ చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల్లో సంక్షేమ పతకాలు ప్రజలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అలాంటి వారికి వేతనాలు పెంచడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు.. తక్షణమే నెలకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు పాటుపడాలన్నారు.. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9 వ తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఎఐటియుసి పట్టణ నాయకులు వేలన్ రాజేంద్ర మురళి భాష సతీష్ శేఖర్ నాగోమి ఉష సెల్వ్ సురేష్ యేసయ్య పాల్గొన్నారు.




## పురవీధులలో శ్రీకృష్ణార్జునుల విహారం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధంగా పట్టణంలోని చెన్నై రోడ్డులో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామివారి బ్రహ్మోత్సవాల్లో గురువారం ద్రౌపతి దేవి వస్త్రాహరణం నిర్వహించారు. ఉదయం ఆలయంలో నువ్వు అంటే శ్రీకృష్ణ స్వామి, ద్రౌపతి దేవి సమేత ధర్మరాజ స్వామి, భీమార్జున నకుల సహదేవుల మూలవిరాట్లకు విశేషాలు అనంతరం పూజ నిర్వహించారు. శ్రీకృష్ణుడు, ద్రౌపది సమేత అర్జునుల ఉత్సవ మోతులకు విశేషాలంకరణ అనంతరం సప్పరంపై కొలువుతీరిన స్వామి అమ్మవాళ్లను పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కర్పూర నిరాజనాలు సమర్పించారు.



## శ్రీకాళహస్తి పట్టణం 32వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

**శ్రీకాళహస్యం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 32వ వార్డులో ఆంధ్రప్రదేశ్ సూపర్ పాలన అభివృద్ధి కార్యక్రమం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిర్వహించారు. సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజా సమస్యలను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తెలుసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి వార్డు ప్రజలు దుశ్శాలతో సన్మానించి పూల వర్షంతో స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మంచిని వివరిస్తూ చేయబోయే మంచిని ప్రజలకు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీకాళహస్తి పట్టణం నందు లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడంతో శ్రీకాళహస్తి నందు రౌడీయిజం లేకుండా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

